# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



మంగళవారం 25 మార్చి 2025


## రెవిన్యూ సమస్యలు సత్వరం పరిష్కరించాలి

### సబ్ కలెక్టర్ వైఖోం నైదియా దేవి

రాజంపేట అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల రెవెన్యూకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోం నైదియా దేవి ఆదేశించారు. సోమవారం తన ఛాంబర్‌లో రాజంపేట, పుల్లంపేట, నందలూరు, ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు, పెనగలూరు మండలం నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వెంటనే సంబంధిత తాసిల్దారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో మండల స్థాయిలోని సమస్యలు అక్కడే పరిష్కరించుకోవాలని కొందరికి సూచించారు. పలు సమస్యల పరిష్కారం కోసం 32 మంది వినతులను అందచేశారు.

### కడప కలెక్టరేట్ లో

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం..

కడప కార్పొరేషన్ మార్చి 24 ప్రభాతవార్త:



తన భూమిని పాస్ బుక్ లో ఎక్కించలేదని సోమవారం కడప కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యాలయంలో బి.మఠం మండలం ముడమాల గ్రామానికి చెందిన గుడిమె సుధాకర్ కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేయగా.. పోలీసులు వచ్చి అడ్డుకుని స్టేషన్ కు తీసుకెళ్లారు. బి మఠం మండల రెవెన్యూ అధికారులు తన భూమికి సంబంధించిన రికార్డ్స్ పాస్ బుక్లో ఎక్కించలేదని బాధన వ్యక్తం చేశారు.

# నష్ట పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

- వచ్చేది మన ప్రభుత్వమే
- వచ్చిన నెలకే రైతుల కళ్ళలో ఆనందం కలిగిస్తా
- కనీ వినీ ఎరుగని రీతిలో అపార నష్టం
- రైతులపై కపట ప్రేమ చూపుతున్న కూటమి ప్రభుత్వం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

పులివెందుల,మార్చి24,ప్రభాతవార్త:

నియోజక వర్గంలోని లింగాల మండలంలోను మరియు సరిహద్దు శివారులోనీ అనంత జిల్లా గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి కనీ వినీ ఎరుగని రీతిలో అపార నష్టం వాటిల్లిందని మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం లవైఎస్సార్ జిల్లాలలోని లింగాల మండలంలోని పార్న పల్లి ,తాతిరెడ్డిపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడారు. పంట నష్టం కారణంగా వారి ఆవేదనను అర్థం చేసుకు న్నారు. రైతులను ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం చేస్తామన్నారు.అనంతరం మీడియా సమావేశంలో వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులపై కపట ప్రేమ చూపు తోందన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు భీమా, ఇన్ పుట్ సబ్సిడీ అందజే యాలన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తి వేశారు అని చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు సున్నా వడ్డీ రుణాలు కూడా అందడం లేదనీ రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, భీమా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వర్షాలు, గాలులతో పంట నష్టం తీవ్రంగా ఏర్పడిందనీ అరటి టన్ను నెల కిందట రూ.26 వేలు ధర పలికితే ఇప్పుడు ఎవరూ అడిగేవారు కానీ కొనే వారు లేరు అని ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది అని , మన వైఎస్సార్సీపీ పాలనలో ప్రతీ రైతుకు న్యాయం చేశామన్నా రు. అరటి సాగులో రాష్ట్రంలోనే పులివెందుల నంబర్ వన్ స్థానంలో ఉందినీ మా ప్రభుత్వంలో రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్లు ఏర్పాటు చేశామని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్లు కూడా వాడుకోలేక పోతున్నారు.ప్రభుత్వం స్పందించి యూజర్ ఏజెన్సీకి అప్పగించి ఉంటే నష్టం జరిగేది కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది మన ప్రభుత్వమే అని మళ్లీ ప్రతీ రైతు కళ్లలో ఆనందం కనిపించేలా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక భీమా, ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తాం అని రైతులకు హామీ ఇచ్చారు.

# కాపాడండి మహాప్రభో....

### వృద్ధదంపతులు సబ్‌కలెక్టర్‌ను వేడుకోలు

### న్యాయం చేస్తామన్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్



సమస్యలను స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్

మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త :

మనవళ్ళు నుంచి ప్రాణహాని ఉందని కాపాడండి మహాప్రభో అంటూ వృద్ధ దంపతులు సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌ను వేడుకొన్నారు. సోమవారం పిజిఆర్ఎస్‌లో భాగంగా మదనపల్లె సబ్‌కలెక్టర్‌కు వృద్ధ దంపతులు వచ్చి న్యాయం చేయాలని కన్నీటితో విన్నవించారు. దీంతో స్వయంగా సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ కార్యాలయం నుంచి బయటకు వచ్చి వారిని ఓదార్చుతూ జరిగిన విషయాన్ని క్షుణ్ణంగా విచారించి వారి ఇచ్చిన అర్జీని స్వీకరించారు. పీలేరు నియోజకవర్గం కెవిపల్లి మండలం గ్యారంపల్లి పంచాయితీ సంకేనగుట్టపల్లెకు చెందిన ఎగువ రాజారెడ్డి(90), ఎల్లమ్మ(85)లు భార్యభర్తలు వీరికి మునేళ్లపల్లెలో బావితో కూడిన 15ఎకరాల సాగుభూమి, గ్రామంలో సొంత ఇల్లు ఉన్నాయి. వీరి కుమారుడైన వెంకటరమణారెడ్డికి శాంతమ్మతో వివాహమైంది. వెంకటరమణారెడ్డికి బిడ్డలు(మనవళ్ళు) దామోదర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, లోకేష్‌రెడ్డిలు అయితే తల్లి శాంతమ్మ మృతి చెందడంతో వెంకటరమణారెడ్డి మరోవివాహం చేసుకొని కొంత భూమి భాగాన్ని మనవళ్ళకు రాయిచ్చారు. ఇదిలా ఉండగా అవ్వతాతల పేరుతో ఉన్న ఆస్థిని మొదటి మనవడు దామోదర్‌రెడ్డి వృద్ధదంపతులను కొడవలితో చంపుతానని బెదిరించి ఆస్థిని రాయించుకొన్నాడు. మిగతా అరకొర ఉన్న ఆస్థిని రెండవ మనవుళ్ళు గిరిధర్‌రెడ్డి, లోకేష్‌రెడ్డిలు మోసగించి రాయించుకొన్నారని తెలిపారు. గత ఆరు నెలలుగా వీరికి ఆహారం లేక, బాగోగులు చూసేవారు లేక తెలిసినవారి పంచన ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని భోరున విలపించారు. దీంతో మదనపల్లెలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ ఎదుట వృద్ధ దంపతులు భోరున విలపించడంతో స్వయంగా సబ్‌కలెక్టర్ బయటకు వచ్చి వారి సమస్యను విని వృద్ధులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# వారం లోగా రైతులకు నష్ట పరిహారం

- పంట నష్టం జరిగిన 12 గంటల్లోనే స్పందించిన ప్రభుత్వం
- దెబ్బ తిన్న ప్రతి రైతును ఆదుకుంటాం
- పరామర్శ యాత్రకాస్త జైత్ర యాత్రగా సాగిన జగన్ పర్యటన
- 25 కోట్లు ఖర్చు చేసిన జెనరేటర్ కూడా లేని కోల్డ్ స్టోరేజ్
- షూట్ కంటే మించి దోపిడీ చేస్తున్న చీనీ మండి ఏజెంట్లు
- శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల, మార్చి 24, ప్రభాతవార్త:

మానవ మాత్రం పూడ్చలేని నష్టపరిహారం నియోజక వర్గంలోని లింగాల మండ లంలో భారీ పంట నష్టం వాటిల్లిందని, పంట నష్టం జరిగిన 12 గంటల్లోనే స్పందించి జిల్లా యంత్రాంగాన్ని అంతా నష్ట పరిహార నివేదికలు తయారు చేయడం కోసం మండలంలో పెట్టిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం లింగాల మండలంలో దెబ్బతిన్న అరటి పంటలను పరిశీలించిన అనంతరం పట్టణంలోని తన నివాసం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎపుడు లేని విధంగా వేల ఎకరాల్లో వడగండ్ల వాన,బలమైన గాలికి మూడు వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది అన్నారు. పంట నష్టం జరిగిన 12 గంటల్లోనే నష్ట పరిహారం నివేదికలు తయారు చేస్తూ ప్రభుత్వం మంచిగా స్పందిస్తూ ఉంటే జగన్ మాత్రం నాలుగు సంవత్సరాల్లో మన ప్రభుత్వం వస్తుంది అపుడు రైతులను ఆదుకుంటామని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు.జగన్ మోహన్ రెడ్డి సోమవారం చేపట్టిన పరామర్శ యాత్ర కాస్తా జైత్ర యాత్రగా సాగిందన్నారు. 2024 కి ముందు అరటి పంట క నష్ట పరిహారం హెక్టర్ కు 25 వేలు వుంటే కూటమి అధికారంలోకి రాగానే 35 వేల రూపాయలకు పెంచడం జరిగింది అన్నారు.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్ నీ నిర్మిస్తే దానిని ప్రభుత్వం వినియోగంలోకి తీసుకురాలేదు అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులతో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.జగన్ పాలనలోనే కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులు పూర్తి చేయకుండానే ప్రారంభించి 15 కోట్లు బిల్లులు చెల్లించక పోవడంతో కాంట్రాక్టరు భవనాలను ప్రభుత్వానికి స్వాధీనం చేయలేదన్నారు.కోల్డ్ స్టోరేజ్ వద్ద నీటి సౌకర్యం కోసం బోరు కానీ కరెంట్ పోయిన సమయంలో విద్యుత్ సరఫరా కోసం జె జెనరేటర్ కూడా ఏర్పాటు చేయలేదు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినా వెంటనే బిల్లులు చెల్లించడం జరిగింది అని ఆ స్టోరేజ్ యూజర్ ఏజెన్సీలకు ఈ నెల 28 న కలెక్టర్ ఆధ్వర్యంలో బిడ్డింగ్ వుంద న్నారు.2019 ఎన్నికల్లో కూడా గండి కోట నిర్వాసితు లకు 10 లక్షలు ఇస్తాను అని చెప్పి ఐదు సంవత్సరాలు కాలం గడిపార న్నారు. షూటు గురించి మాట్లాడుతున్న జగన్ మోహన్ రెడ్డి తన పాలనలో ఎందుకు రద్దు చేయలేదో చెప్పాలన్నా రు.పులివెందుల పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో షూట్ కి మించి చీని మండి ఏజెంట్ల దోపిడీ వుందన్నారు. పంట నష్టపోయిన రైతులతో మంత్రి చరవాని ద్వారా మాట్లాడారు అని ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది అని భరోసా ఇచ్చారన్నారు. ఏ ఒక్క రైతు కూడా నష్ట పోకుండా పార్టీలకు అతీతంగా దెబ్బ తిన్న పంట నివేదికల ద్వారా వారం లోగా నష్ట పరిహారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. 2019 కి ముందు ప్రతి ఒక్కరికీ అరటి పిలకలు ఉచింతగా ప్రభుత్వం అందించేది అని జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ,ఎస్టీ లకు మాత్రమే పరిమితం చేసింది అన్నారు. ప్రస్తుతం నష్ట పోయిన ప్రతి రైతుకు పిలకలు ఉచితంగా ఇచ్చి రైతులను ఆదుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారన్నారు. నిర్జం పల్లిలో సాయంత్రానికి యధ స్థితిగా ప్రజా సౌకర్యాల పునరుద్ధరణ పూర్తి అవుతుంది అన్నారు. అరటి మాత్రమే కాకుండా ఆకుల తోటలు,బొప్పాయి, దానిమ్మ ,మొక్క జొన్న పంటలు కూడా దెబ్బ తిన్నట్లు సమాచారం ఉంది అని దెబ్బ తిన్న ప్రతి ఒక్క పంట రైతులకు ఎకరాకు ముప్ఫై ఐదు వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రమణారెడ్డి, బొజ్జా మైసురా రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ దినోత్సవ ర్యాలీ



రాజంపేట అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త

రాజంపేటలో క్షయ వ్యాధి నివారణ దినోత్స్నవ సందర్భంగా ర్యాలీని సోమవారం రాజంపేట అడిషనల్ ఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే జెండా ఊపి ప్రారంభించారు.డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శేఖర్, టీబీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్ ఆధ్వర్యంలో టీబీ సూపెర్వైసోర్ జయప్రకాశ్ పర్యవేక్షణలో ముఖ్య అతిథిగా రాజంపేట అడిషనల్ సూపరింటెండెంట్ మనోజ్ హెగ్డే హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ బాలరాజు సౌజన్యం తో పది మంది టీబీ పేషెంట్స్ కి పౌష్టిక ఆహారం అడిషనల్ ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ సేవలు అందించినందుకు గాను డాక్టర్ అశోక్ చైతన్య కు సిబందికి ప్రశంస పత్రాలు ప్రదానం చేయడం జరిగింది. అనంతరం రాజంపేట ఏరియా హాస్పిటల్ నుండి మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఐ ఎం ఏ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ బాలరాజు, సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరాజు, ఆర్ ఎం డాక్టర్ అనిల్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ సౌజన్య, డాక్టర్ సుధాకర్, డాక్టర్ సునీల్, డాక్టర్ జీవ. సుబ్బారెడ్డి, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ శశాంక్, డాక్టర్ చలమయ్య అకేపాడు పి హెచ్ సి సూపెర్వైసోర్ రవిశంకర్ రాజు, ఎం పి హెచ్ ఇ ఓ శంకర్రాజు, యూ డి సి సిదిరామయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ స్వామి దాస్,ఏ ఎన్ ఎం లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశాలు, ప్రియాంక నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాలగొన్నారు.

## ఉగాది వేడుకలకు జిల్లా ఎస్పీకి ఆహ్వానం

రాజంపేట అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త:



30న జరగనున్న విశ్వాసునామ ఉగాది వేడుకలకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ను రాయలసీమ కళా పీఠం ఆహ్వానించింది. రాయలసీమ కళా పీఠంఆధ్వర్యం లో జరుగు ఉగాది వేడుకలకు ముఖ్య అతిథిగా రావాలని జిల్లా ఎస్పీని రాయలసీమ తల్లాపిట్టం అధ్యక్షుడు టి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమణ జిల్లా ఎస్పీని కలిసి కోరారు. కవులకు, కళాకారులకు సమాజ సేవకులకు ఉగాది పురస్కారాలు అంద చేయనున్నట్లు ఎస్పికి వివరించారు.

### మార్కెట్ చైర్మన్ పదవి జనసేనా కా? టిడిపి కా!

## అంతర్ మథనంలో టిడిపి నాయకులు.

రైల్వే కోడూరు మార్చి 24 ప్రభాత వార్త...



రైల్వే కోడూరు నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కీలక దశకు చేరడంతో జనసేనా కా, లేక, టిడిపి కా అన్న అంతర్ మథనంలో ఇరు పార్టీల వారు ఎవరికి వారుగా ప్రయత్నాలు కొనసాగిస్తున్న సందర్భంగా ఎట్టకేలకు జనసేనకు అధిష్టానం కేటాయించడంతో తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నేతలు అంతర్ మథనంలో పడ్డారు. ముఖ్యంగా ఉమ్మడి పార్టీ కి చెందిన ఇరు పార్టీల వారు ముమ్మరంగా ప్రయత్నాలు చేయడంతో అధిష్టానానికి తలనొప్పిగా మారిన సందర్భంలో సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సంబంధిత నియోజకవర్గం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జనసేన పార్టీకి చెందిన ముఖ్యులు పాల్గొని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి పై సుదీర్ఘ అభిప్రాయ సేకరణలో పడ్డారు. ముఖ్యంగా రెండు పార్టీలకు అనుసంథానంగా ఉన్న ముక్కా రూపానంద రెడ్డి ఎవరికీ కేటాయించాలో అన్న ఆలోచనలో తల మునకలైనట్లు తెలిసింది. ముఖ్యంగా రైల్వే కోడూరులో కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేగా జనసేన అభ్యర్థిని గెలిపించుకోవడంలో రూపానంద రెడ్డి క్రియాశీలక బాధ్యతలు చేపట్టి అభ్యర్థిని విజయవంతంగా గెలిపించుకుని అటు పిమ్మట కుడా చైర్మన్ కావడంతో మరింత బాధ్యతలు ముక్కా రూపానంద రెడ్డి పై పడటంతో బాధ్యతలతో చైర్మన్ పదవిని ఎవరికి ఇవ్వాలో ఆయన ఒకింత ఆలోచనలో పడి ఎట్టకేలకు సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తల కార్యకర్తల నాయకుల అభిప్రాయాలను సేకరించి అదేవిధంగా అధిష్టానానికి పంపుతున్నట్లు తెలిసింది. ముఖ్యంగా ఆది నుండి తెలుగుదేశం పార్టీకి అంటిపెట్టుకున్న కార్యకర్తలను జనసేనకు కేటాయించడంతో పరిస్థితులు తలకిందులయ్యాయి. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి చెందిన వీరాభిమానులు ముఖ్యంగా మార్కెట్ పదవిని ఆశించిన క్షత్రియ నాయకులలో తీవ్ర నిరాశ ఎదురైందని వారు అర్థం కాని స్థితిలో క్షత్రియులు తల పట్టుకుంటున్నారు. ముఖ్యంగా ఎంతోకాలంగా ఎదురు చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనసేనకు కేటాయించడంతో కొంతమంది ఆశించి బంగపడ్డ నాయకులలో అంతర్ మథనంలో మొదలయ్యి ఎటు వెళ్లాలో తెలియక ఆలోచనలో పడ్డారు. దీనిపై సంబంధిత అధిష్టానం పక్కాగా సర్వే చేసి మార్కెట్ చైర్మన్ పదవి ఎవరికి ఇవ్వాలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటే తెలుగుదేశం పార్టీ మనుగడ సాగించవచ్చు.

# వేలు కొట్టు... ఎన్ఓసీ పట్టు

- :ఎన్ఓసీ కోసం రెవెన్యూ కార్యాలయాల వద్ద పడిగాపులు
- : కరెంటు మీటర్లకు ఎన్ఓసీనా?
- :మాముళ్లు ఇవ్వనిదే సంతకం పెట్టని అధికారులు

బద్వేలు, మార్చి 24 (ప్రభాతవార్త):

బద్వేలు, గోపవరం మండలాలలో సామాన్యుడు ఇళ్లు కట్టుకుని కరెంటు మీటరు తెచ్చుకోవాలంటే అధికారుల అనుమతి తప్పనిసరి అని గతంలో ఆర్డీవో ఆకుల వెంకటరమణ భూ ̍బ్జాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రణాళిక నేటికి కొనసాగుతోంది. తన సొంత ఇంటికి కరెంటు మీటరు కావాలంటే ఎన్ఓసీ పేరుతో డబ్బులు ఇవ్వనిదే సంతకాలు పెట్టని పరిస్థితి బద్వేలు, గోపవరం మండలాలలో ఏర్పడింది. కరెంటు మీటరు కావాలని వెళితే వాటికి సంబంధించిన కాగితాలు ఉన్నాయా ఉంటే పత్రాలు తీసుకుని డబ్బులు ముట్టచెబితే వెంటనే ఎన్ఓసీ ఇస్తాం అని అని అధికారులు చెబుతుంటే సామాన్యుడు అసహనానికి గురవుతున్నాడు. నా ఇంటికి కరెంటు మీటరు కావాలంటే వేల డబ్బులు ఇస్తే కాని ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందా అని ఆవేదన చెందుతున్నా అధికారులలో చలనం లేదు. వేలు కొట్టు.. ఎన్ఓసీ పట్టు అన్నట్లుగా ఈ రెండు మండలాల తీరు పట్టణ వాసులను ఇబ్బందికి గురిచేస్తుంది. ఎన్ఓసీ కావాలని అడిగితే ప్రతి ఒక్కరికీ మాముళ్లు ఇస్తే గాని ఎన్ఓసీ రాదని, లేకపోతే ఏమి చేయలేమంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే మాత్రం ఎన్ఓసీ కాగితం అధికారుల టేబులు మీద ఎన్ని రోజులైనా ఉండవలసిందే... సామాన్యుడు కాళ్లరిగేలా కార్యాలయంచుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తున్నా ఏలాంటి చలనం ఉండదు. రాష్ట్రంలో గాని, జిల్లాలో గాని ఇలాంటి పరిస్థితి లేదని, ఈ ఎన్ఓసీ పాలసీ తీసివేయాలని ప్రణాళిక ఏర్పాటుచేసిన ఆర్డీవో ఆకుల వెంకటరమణను అన్ని రాజకీయ పార్టీలు అడిగినప్పటికీ కొన్ని నిబంధనలు ఉండడం వలన భూ కబ్జాలు అరికట్టాలంటే ఈ పాలసి తప్పనిసరిగా ఉంటే ఆక్రమణలు జరగకుండా ఉంటాయని నాయకులకు చెప్పారు. అయితే ఆ అధికారి బదిలీ అయ్యాక కొద్ది రోజులు ఈ పాలసిని అధికారులు తొలగించి నేరుగా విద్యుత్ అధికారులు మాముళ్లు తీసుకుని ఇచ్చే విధంగా ఏర్పాటు చేశారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు మళ్లి పాలసీని అమలు చేసి రెండు మండలాలలో ఎన్ఓసీ కావాలంటే రూ.20వేలు డబ్బులు ఇస్తే తప్ప లేకపోతే ఎన్ఓసీ ఇవ్వమని ఎవరైనా గట్టిగా అడిగితే ఆ కాగితాలు ఎన్నినెలలు అయినా టేబుల్‌పై ఉండడం వలన ప్రజలు మండిపడుతున్నారు. భూ ఆక్రమణలు తగ్గినా అధికారులు పెట్టిన పాలసీలు మాత్రం కొనసాగిస్తూ మాముళ్ల మత్తులో జోగుతున్నారని ప్రజలు రెవెన్యూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటు రెవెన్యూ, అటు విద్యుత్ అధికారులు ప్రజల జీవితాలతో చెలగాటమాడడమే కాకుండా సొంత ఇళ్లు కట్టుకున్న వ్యక్తికి వెలుగు లేకుండా చేస్తున్నారు. ఈ పాలసీని ఇప్పటికైనా తొలగించాలని కోరుతున్నారు.

### స్వాభిమాన్ మరాఠా మహాసంఘ్

## అంతర్జాతీయ అధ్యక్షుడుగా బిఎన్ ఆర్ సాగర్

బద్వేల్ అర్బన్ ,మార్చి 24 , ప్రభాతవార్త



అంతర్జాతీయ స్వాభిమాన్ మరాఠా మహా సంఘ్ అంతర్జాతీయ అధ్యక్షుడుగా స్వరాజ్య భూషణ్, మరాఠా రత్న ఎం. కే. బీఎన్ఆర్ సాగర్ ను నియమించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కృషీ రాజ్ టకలే పాటిల్ ద్వారా నియామక పత్రం అందినట్లు తెలిపారు. బిఎన్ ఆర్ సాగర్ అఖిల భారతీయ మరాఠా పరిషత్ మరియు స్వాభిమాన్ మరాఠా మహా సంఘ్ జాతీయ అధ్యక్షులుగా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మరాఠా సంఘం గౌరవాధ్యక్షులు, స్టేట్ ఇన్చార్జ్ గా, రాష్ట్రీయ మరాఠా సేవా సంఘ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గా సేవలందిస్తున్నారు. ఇప్పటికే సాగర్ కు జాతీయ అవార్డులుతో పాటు యూనివర్సల్ అచీవర్స్ బుక్ వరల్డ్ రికార్డ్స్ లోను పేరు నమోదు అయినది. బీఎన్ఆర్ సాగర్ సేవలను గుర్తించి అంతర్జాతీయ అధ్యక్షుడుగా నియామకం జరిగిందని తెలిపారు. ఆ సంఘ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు డా. హేమంత్ సర్కార్ రాథౌడ్, అంతర్జాతీయ కార్యాధ్యక్షులు రవి ప్రతాప్ పాటిల్, రాష్ట్రీయ కార్యదర్శి రజబీర్ సింగ్, రాష్ట్రీయ మహిళా అధ్యక్షురాలు కోకిల, రాష్ట్రీయ కార్యాధ్యక్షులు నీలేష్ ధుమాలే పాటిల్ మరియు ఉగాండా, సౌది అరేబియా, థాయ్ లాండ్, దుబాయ్, మొదలగు దేశాల సంఘ్ అధ్యక్షులు తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఎన్ఆర్ సాగర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం తనకు మరింత బాధ్యతలను పెంచిందని తాను భవిష్యత్తులో సమాజ సేవకై మరియు దేశ సేవకై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. బీఎన్ఆర్ సాగర్ కు సంఘ్ అంతర్జాతీయ అధ్యక్షుడుగా నియామకం తో వారి బంధు మిత్రులలో హర్షం వ్యక్తమవుతోంది.

## టమోటా సస్యరక్షణపై రైతులకు అవగాహన

కలికిరి, మార్చి 24, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంట పల్లె పంచాయతీ పాత హరి జనవాడలో సోమవారం అం గారు యూనివర్సిటీ వ్యవసా య కళాశాల విద్యార్థులు కలి కిరి కృషి విజ్ఞాన కేంద్రం కోఆ ర్డినేటర్ డా.మంజుల పర్యవేక్ష ణలో రైతులకు టమోట పంటపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. టమోటా పంటలో ఆవాలు, బంతి మరియు ధాన్యపు పంటలతో పంట మార్పిడి చేస్తే నులిపురుగుల ఉధృతి తగ్గుతుందన్నారు. అదే విధంగా వేసవిలో దుక్కులు లోతుగా దున్నడం వల్ల నేలలో ఉన్న నిద్రావస్థలో ఉన్న పురుగులు నివారించవచ్చని వారు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ద్యార్థులు వంశీ, విష్ణువర్ధన్‌రెడ్డి, అబ్దుల్ హాజీ, బాల లింగమయ్య, విజయకు మార్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, రైతులు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాలు లెక్కచేయని వైనం

సిద్దవటం, మార్చి 24, ప్రభాతవార్త:

న్యాయస్థానం పరిధిలో ఉన్న పెద్దపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 936/ఎ ఉ న్న కొంత మంది కోర్టు దిక్కరణ ఉల్లంఘించి కట్టడాలు జోరుగా కొనసాగిసు న్నారు. మాకు అడ్డొస్తే అంతే సంగతులు అంటూ అక్కడికి వెళ్లిన వారిని బెది రిస్తున్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామం పెద్దపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 936/ఎ డికెటి స్థలం న్యాయ స్థానం పరిధిలో ఉన్న కొంత మంది కోర్టు దిక్కరణ చేసి జోరుగా కట్టడాలు నిర్మిస్తున్నా నియంత్రణ కట్టడిలో అధికా రులు ఏమాత్రం పట్టించుకోలేదని పలువురు విమర్శిస్తున్నారు. గత కొన్ని రోజు లుగా కట్టడాలు నిర్మిస్తూ మాకు ఎవరు అడ్డొస్తారంటూ జోరుగా నిర్మిస్తున్నారు. ఈ విషయమై స్థానిక మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలతను వివరణ కోరగా స్థానిక వీఆర్వోకు కట్టడాలు నిలుపుదల చేయమన్నారు.

## ఇసుక అక్రమ రవాణా స్థావరాలపై ప్రత్యేక నిఘా

సిద్దవటం, మార్చి 24, ప్రభాతవార్త:

ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఒం టిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబు తెలిపారు. మండలంలోని దేగనవారిపల్లె, మాచుపల్లి, మూలపల్లె క్రాస్ సిద్దవటం తదితర గ్రామాల్లో పెన్నా నది నుంచి అక్రమ ఇసుక రవాణా జరగకుండా గట్టి చర్యలు తీసుకొని ప్రత్యేక నిఘా ఏర్పా టు చేశారు. సోమవారం బండి కనుమ రహదారిలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఆ ప్రాంతంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టి ఇసుక రవాణా తర లిపోకుండా కట్టడి చేశారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట సీఐ బాబు మాట్లా డుతూ అక్రమ ఇసుక రవాణా జరగకుండా మాపై ఉన్న అధికారుల ఆదేశాలతో కొన్ని పెన్నా పరివాహ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అందులో భాగంగా బండి కనుమ రహదారిలో తనిఖీలు చేశామని రాత్రి వేళల్లో కూడా ఇసుక అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేపడతామని ఉచిత ఇసుక విధా నం గృహ నిర్మాణాలకు మాత్రమే ఆయా గ్రామాల్లో వినియోగించుకోవాలని ఉచిత ఇసుక విధానం ముసుగులో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన అన్నారు.

## మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు 40 గంటలు శిక్షణ

కడప లీగల్, మార్చి 24, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి మరియు మీడియేషన్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశాల మేరకు ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.శ్రీదేవి, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ న్యాయ సేవా సదన్ కడప నందు మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు 40 గం టలు శిక్షణ అనే అంశంపై ప్రారంభ సెషన్ కార్యక్రమం న్యాయవాదులతో నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది ఒక ప్రక్రియ. ఇది వివాదాలను పరిష్కరిస్తున్న మంచి పద్ధతి. ఇది ఖర్చు మరియు సమయాన్ని ఆదా చేస్తుంది. ప్రాథమిక నియమాలు, అభ్యసం, అభ్యాస సూ త్రాలు, వయోజన అభ్యాసం, శిక్షణ, మధ్యవర్తిత్వ శిక్షణ, నిర్వహణ పరి ష్కారం, పాత్ర పోషించడం, సెక్షన్ 89కి ప్రత్యేక సూచనతో ఏడీఆర్ ఔచి త్యం, పౌర విధాన నియమావళి, 1908, మధ్యవర్తిత్వం మరియు మధ్యవ ర్తిత్వం ప్రతిఘటన, మధ్యవర్తిత్వం మరియు లోక్ అదాలత్‌కు మధ్య వ్యత్యా సం, ప్రయోజనాల మధ్య వర్తిత్వాలు, పాత్ర పోషించడం-1, కాకస్ మరియు ముగింపు పరిష్కారం, పరిష్కారం కానిది తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పీజీ సురేష్, రిసోర్స్ పర్సన్, ట్రైనర్, కేరళ, జి.జ్యోతి, రిసోర్స్ పర్సన్/ట్రైనర్, కేరళ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ జార్ఖండ్ వాసి మృతి

దువ్వూరు, మార్చి 24, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కటికపల్లె గ్రామంలో ఈ నెల 18వ తేదిన కరెంట్ పనులు చేస్తూ గాయపడి ఆస్పతిలో చేరగా చికిత్స పొందుతూ జార్ఖండ్ వాసి సోమవారం మరణించినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి..జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కొంతమంది యువకులు కరెంట్ పనుల నిమిత్తం కడప జిల్లాకు వచ్చారు. అందులో భాగంగా ఈ నెల 18న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన జంమ్దార్ తువిడ్(27) పనుల్లో భాగంగా విద్యుత్ స్థంబం ఎక్కి పనులు చేస్తూ ఉండగా అదుపుతప్పి కిందపడ్డాడు. దాంతో తలకు గా యాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుకువెళ్లగా అక్కడి నుం డి మెరుగైన చికిత్స కొరకు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ జంమ్దార్ తువిడ్ మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. అతని బంధు వుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఉపాధ్యాయునికి ఆర్థిక సహాయం అందజేత

రైల్వే కోడూరు అర్బన్ మార్చ్ 24 ప్రభాత వార్త.

16 తేదీన ఆదివారం కరగంబాడి కట్ట పుట్టాలమ్మను దర్శనం చేసుకుని తి రుగు ప్రయాణంలో శెట్టి గుంట దగ్గర రోడ్డు ప్రమాదానికి గురైన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శ్రీ హరినీ మాధురి హాస్పిటల్ తిరుపతి నందు పరామ ర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం సమిష్టిగా కలిసి సుమారు ఒక లక్ష పదివేల నాలుగు వందల నలభై రూపాయలు కరస్పాండెంట్ కుమార్ మరియు హెడ్మాస్టర్ రాహుల్ ద్వారా హాస్పిటల్ ఖర్చుల నిమిత్తమై అంద జేయడం జరిగింది.

# చిప్పిలిలో ఇరు వర్గాల ఘర్షణ

### రాళ్లతో దాడి చేసుకున్న యువకులు

### ఒకరి పరిస్థితి విషమం

మదనపల్లి క్రైమ్, మార్చి 25 ప్రభాతవార్త.

మదనపల్లి మండలం బెంగుళూరు రోడ్డులోని చిప్పిలిలో సోమవారం సా యంత్రం కొందరు యువకులు రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ దాడిలో చిప్పిలి కి చెందిన లడ్డు అనే యువకుడు మండలంలోని జం గాలపల్లి కు చెందిన ఆదికేశవ(40), వేంపల్లి కి చెందిన చరణ్ (30), అంకి శెట్టిపల్లి కి చెందిన సుమంత్ (30) లను రాళ్లతో దాడి చేశాడు. ఈ దాడిలో ఆదికేశవ, చరణ్, సుమన్ లు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వారికి మెరుగైన వైద్యం అందించారు. వారిలో ఆది కేశవ పరిస్థితి విషమిం చడంతో మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేశారు. సుమన్, చరణ్ లు ప్రభు త్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. ఘటనపై మదనపల్లి తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైసీపీ నాయకుడు దేవరాజు హఠాత్మరణం.

చిట్వేలి,మార్చి 24, ప్రభాతవార్త:

వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా ఆర్గనైజర్ కన్వీనర్‌గా ఇటీవల నియమితు లైన మండల పరిధిలోని పోలోపల్లి గ్రామానికి చెందిన కొండూరు దేవరాజు (42) ఆదివారం రాత్రి 11:00 హైదరాబాదులో గుండెపోటుతో హఠాత్మరణం చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతని మరణం పార్టీకి తీరని లోటు అని పలువురు వైసిపి నాయకులు అన్నారు. సోమవారం సాయంత్రం స్వగ్రా మం పోలోపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఓబులవారిపల్లి వైయస్ఆర్సీ పీ పార్టీ మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి,చిట్వేలి గ్రామ ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, ధర్మారెడ్డి, జిల్లా యువత అధ్యక్షుడు శివారెడ్డి, రమ ణారెడ్డి, నవీన్, హజరత్ రెడ్డి, అంత్యక్రియలకు హాజరయ్యారు.

## చవ్వా విజయ శేఖర్‌రెడ్డికి నివాళులు

పులివెందుల, మార్చి 24,ప్రభాతవార్త:



పులివెందుల వైఎస్ఆ ర్ సీపీ మున్సిపల్ ఇ న్చార్జి వైయస్ మనోహ ర్ రెడ్డి బావమరిది ప్రముఖ పారిశ్రామికవే త్త చవ్వా విజయ శేఖర్ రెడ్డి మరణించిన వార్త తెలుసుకొని సోమవారం ఉదయం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కడప జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి పులివెందులకు చేరుకొని సీవి సుబ్బారెడ్డి నివాసం వద్ద విజ య శేఖర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు విశ్వనాథరెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి, మాధవరెడ్డి, జఫరుల్లా, సుదర్శన్ రెడ్డి,లొమాడ మోహన్ రెడ్డి,వలి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన వారిని కఠినంగా శిక్షించాలి



అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న నాయకులు

పీలేరు మార్చి 24 ప్రభాతవార్త :

అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించిన నిందితులను అ రెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనా సి వెంకట్రామయ్య డిమాండ్ చేశారు. సోమవారం పీలేరు మాలమహానాడు మండల ఈ యువాధ్యక్షులు జెట్టి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవ మానించడం సిగ్గుచేటని ఈ సంఘటనపై సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు చేయిం చాలని వారన్నారు. విగ్రహాల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉండేలా చట్టాల సవరణ చేయాలని, ఈ దుశ్చర్యకు పాల్పడిన వారు ఎంతటి వారినైనా వారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ తో పాటు రాజ ద్రోహం కేసులు నమోదు చేసి జీవి తంలో జైలు నుండి బయటకు రాకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో జాతీయ అంబేద్కర్ సేవా సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండ్లూరు రాజేశ్వరి, మాలమహానాడు మహిళా అధ్యక్షురాలు నంద్యాల నాగేశ్వరమ్మ, బిస్మిల్లా ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు రహమత్ పీర్, పట్టణ ఉపా ధ్యక్షులు వి. చంద్రశేఖర్, ఆటో కార్మికులు మస్తాన్, ఖాదర్ వలి, బాబు నాయు డు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చింతకాయల రామమూర్తి, బిసి నాయకు లు చక్కెర వెంకటరమణ, మాలమహానాడు కార్యవర్గ సభ్యులు అర్పింట్ రెడే ప్ప, అంబటి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు వేళ ఎకరాల్లో పంట నష్టం

పులివెందుల,మార్చి24,ప్రభాత వార్త:

శనివారం రాత్రి భారీ ఈదురుగాలులతో కూడిన వర్షానికి అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయనీ ఆర్టి కల్చర్ అధికారి రాఘవేంద్ర రెడ్డి అన్నారు. సోమ వారం ఆయన వార్త ప్రతినిధితో మాట్లాడుతూ వైఎస్సార్, ఉమ్మడి అనంత పురం జిల్లాల్లో ఉద్యాన పంటలకు అపార నష్టం వాటిల్లిందనీ దాదాపు 4 వేల కు పైగా ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉన్న అరటి పంట నేలకొరిగిందనీ రెండు జిల్లాల్లోనూ వందలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయారనీ ఒక్క వైఎస్సార్ జిల్లా లింగాల మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి ఈదు రు గాలులతో కూడిన భారీవర్షం కురవడంతో 2,460 ఎకరాల్లో అరటి పంట కూలిపోయిందని, 827 మంది రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని ఆయన తెలిపారు.

## ఒంటరిగా ఉన్న వృద్ధురాలు బంగారం చోరీ

మదనపల్లి క్రైమ్, మార్చి 25 ప్రభాతవార్త.



ఒంటరిగా ఉన్న వృద్ధు రాలు ఇంట్లో గుర్తుతెలి యని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆమె మెడలో ని 35 గ్రాముల బంగారు బొట్టు చైను, చెవి కమ్మల ను అపహరించారు. పోలీ సుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లి పట్టణం దేవల మీ దకు చెందిన రాజమ్మ (80) ఒంటరిగా నివసిస్తోంది. గుర్తు తెలియని దుండ గుడు రాజమ్మ ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించిన దొంగలు, ఆమెను బెదిరించి బంగారు ఆభరణాలను లాక్కొని పారిపోయారు. బాధితురాలు ఒక టవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చే స్తున్నారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి దొంగల ఆచూకీ కోసం గాలిస్తు న్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఒంటరిగా నివసిస్తున్న వృద్ధు ల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. పోలీసులు ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి, నిందితులను త్వరగా పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పాలకుంట శ్రీనివాసులు

పీలేరు మార్చి 24 ప్రభాతవార్త :



భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పీలేరుకు చెందిన పాలకుంట శ్రీనివాసులును బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ప్రకటించారు. 46 మందితో భారతీయ అంబేద్కర్ సేన నూతన రాష్ట్ర కమిటీని ఆదివారం గుంటూరులో శివప్రసాద్ విడుదల చేశారని, సోమవారం పీలేరులో పాలకుంట శ్రీనివాసులు మీడియాకు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నూతన కమిటీ లో తనను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన బాస్ వ్యవస్థా పకులు పిటిఎం శివప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.. భారతీయ అంబేద్కర్ సేన ఆవిర్భావం నుంచి కూడా బాస్ సంస్థ పురోగాభివృద్ధికి తాను చేసిన సేవ లను గుర్తించి రాష్ట్ర కమిటీలో సముచిత స్థానం కల్పించడంతో తన బాధ్యత మరింత పెరిగిందని, దీన్ని సమర్థవంతంగా నిర్వహించి బహుజన వర్గాల ప్రజలను రాజ్యాధికారం వైపు పయనించే దిశగా అడుగులు వేసి బాస్ సంస్థను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## క్షయ రహిత సమాజానికి కృషి చేద్దాం

పులివెందుల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :

క్షయ వ్యాధి లేని సమాజానికి కృషి చేద్దామని నగరిగుట్ట, బాకరాపురం పట్ట ణ ప్రాథమిక వైద్యాశాలల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాం తకుమార్ లు పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సం దర్భంగా పులివెందుల ప్రాంత క్షయ వ్యాధి నివారణ విభాగం ఆధ్వర్యంలో ఏఎ న్ఎం లు, ఆశా కార్యకర్తల చే పాత ప్రాంతీయ ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వ హించి పుర వీధుల గుండా మహాత్మా గాంధీ కూడలి వరకు చేరుకుని అక్కడ మానవహారం ఏర్పాటు చేసి క్షయ లేని సమాజం నిర్మిద్దాం, టీబీ నివారణ మనందరి బాధ్యత, టీబీ అంతం మనందరి పంతం అనే నినాదాలు పలికారు. ఈ కార్యక్రమం లో టీబీ ఎంపీహెస్ నాగుల నాయక్, భాగ్యలక్ష్మి, నల్లపురెడ్డి పల్లి ప్రాథమిక వైద్యాశాల సూపర్ వైజర్ లు సతీష్, కృష్ణవేణి, ఐసీటీసీ కౌన్సి లర్ వెంకటసుబ్బయ్య, సుమలత, సుబ్బారెడ్డి, బాదల్ వలి, ల్యాబ్ టెక్నీషి యన్ రాధా రాణి, నాగేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యం తగదు



వేంపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :

క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యం తగదని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి సూ పరింటెండెంట్ డా.శేఖర్ అన్నారు. సోమవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా ఇక్కడి ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే తాళ్లపల్లి పీ హెచ్ సి వైద్యుడు డాక్టర్ పృధ్వీ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాధి నివారణకు అవగాహన తప్పనిసరి అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సమీప ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలన్నారు. నిర్ధారణ అనంతరం ఆరు నెలల పాటు ఉచిత మందులు పంపిణీ చేస్తారన్నా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వైద్యనాథ్, దీప, సిహెచ్వో వెంకటరత్నం, హెచ్ఈ షఫివున్నిసా, సూపర్ వైజర్లు ఫకృద్దీన్, అరుణాదేవి, అంకయ్య, టీబీ విభాగం సూపర్ వైజర్ సుకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలో దుర్వినియోగమైన

### నిధులు రికవరీ చేయకపోతే ఆందోళనలు చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహులు

పీలేరు మార్చి 24 ప్రభాతవార్త :

పీలేరు మేజర్ పంచాయతీలో పంచాయతీ నిధులు కోటి 40 లక్షల రూ పాయలు దుర్వినియోగానికి పాల్పడిన వారిపై పోలీసు కేసులు నమోదు చేసి, దుర్వినియోగం అయిన నిధులు రికవరీ చేసి పంచాయతీ ఖజానాలో జమ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు డిమాండ్ చేశారు పంచాయతీ నిధులు రికవరీ చేయాలని కోరుతూ సోమవారం పీలేరు పంచాయతీ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రజల సొమ్ము దుర్వినియోగానికి పాల్పడిన వారిపై పోలీసులు కేసు నమో దు చేసి అరెస్టు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా పి.ఎల్ నరసింహులు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి కోసం ప్రజలు చెల్లిస్తున్న నిధులు పంచాయతీ అభివృద్ధి కోసం ఖర్చు చేయకుండా సర్పంచ్ తన సొంత ఖజానాలో జమ చేసుకున్నా రని,.డీజిల్ బిల్లు, ప్లాన్ అప్రూవల్, ఇంటి పన్నులు, పంచాయతీ ఖజానాలో జమ చేయకుండా సర్పంచ్ సొంత ఖజానాలో జమ చేసుకున్నారని ఆరోపించారు.2024 జులై లో మదనపల్లి డిఎల్ పీవో ఇతర అధికారులు నిధులు దుర్వినియోగం పై విచారణ జరిపి ముగ్గురు పంచాయతీ అధికారులను సస్పెండ్ చేసి, సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేశారని, ఇప్పటికీ తొమ్మిది మాసాలు అవుతున్న ఇంతవరకు సర్పంచ్ పై చర్యలు తీసుకోలేదని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆ రోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్, పీలేరు నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి నరసింహులు, ప్రజా నాట్య మండలి నాయకులు గుర్రప్ప ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ కుమార్, ఏపీ రైతు సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి,పరదేశి రెడ్డి, పాల్గొన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్ అధికమైంది

పోరుమామిళ్ల రూరల్, మార్చి 24ప్రభాతవార్త:

తెలుగు రాష్ట్రాలలో ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ అధికం కావడం జరిగిందని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈనాడు తెలుగు రాష్ట్రాల లో ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ అధికం కావడం జరుగుతున్న దని యూనివర్సిటీల్లో ఇంజనీరింగ్ కాలేజీల్లో , మెడికల్ కాలేజ్ లో చదువుకుంటున్న యువత ఆన్లైన్ గేమ్స్ కు అలవాటు పడి అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకోవడం ఎక్కువ అవుతున్నాయని, ఇందుకు కారణం యు వతను తప్పుదోవ పట్టించే విధంగా టీవీలలో పేపర్లలో యాడ్స్ ద్వారా కోటీ శ్వరులు కావచ్చని సినిమా యాక్టర్స్ ,సెలబ్రిటీస్, ప్రచారం చేయడం వల్ల తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ కావడం జరిగిందని దీనికి కారణం ఆన్లైన్ గేమ్స్ నిర్వహిస్తున్న వారి పైన. యాడ్స్ లో నటించిన సెలబ్రిటీస్ పై కఠిన చర్య లు తీసుకోవాలన్నారు. అలాగే తెలంగాణలో సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జ నార్ ఆన్లైన్ గేమ్స్ ప్రచారం చేస్తున్న సెలబ్రిటీస్ వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రభుత్వం, పోలీస్ అధికారులు. కఠిన చర్యలు తీసుకొని ఆన్లైన్ గేములు జ రగకుండా అమాయక యువత చనిపోకుండా కాపాడాలని, మారక ద్రవ్యాలు, డ్రగ్స్ , మట్కా.కన్నా ప్రమాదకరమన్నారు.

## సతీష్ రెడ్డిపై ఆరోపించే అర్హత రాంగోపాల్ కి లేదు

### వైకాపా నాయకులు నంద్యాల హేమాద్రి రెడ్డి

పులివెందుల,మార్చి24,ప్రభాతవార్త:

వైఎస్ ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి మీద ఆరోపణలు చేసే అర్హత రాంగోపాల్ రెడ్డికి లేదు అని వైకాపా నాయకులు సతీష్ రెడ్డి అనుచరుడు నంద్యాల హేమాద్రి రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సతీష్ రెడ్డి ఏనాడు నీలాగా అధికారులను బ్లాక్ మైల్ చేస్తూ పట్టణములో నీవు చేసిన భూ కబ్జాలు ఎన్నో వున్నాయి అని సతీష్ రెడ్డి 1999 నుంచి 2019 వరకు ఏ రోజు కూడా తెలుగు దేశం టికెట్ కావాలని కోరలేదని తెలుగు దేశం పార్టీ అధిష్టానం గుర్తించి ఇవ్వడం జరిగింది నీలాగా 2016లో చంద్రబాబు ముఖ్యమంత్రి గా వున్నపుడు ముఖ్యమంత్రి ఫోటో వారి కుమరుడు లోకేశ్ ఫోటో ని లెటర్ హెడ్ పై పెట్టి అప్పటి ఇరిగేశాన్ ఈఈని బ్లాక్ మైల్ చేసినది వాస్తవము కాదా అని ప్రశ్నించారు. 2003 సంవత్సరములో దొంగ ఆర్వో పుట్టించి నీవు దొంగ బియ్యం ఎత్తింది వాస్తవము కాదా అప్పుడు సింహాద్రి పురం దాటిన తర్వాత మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ అధికారాలు దొంగ బియ్యం పట్టుకుంటే ఎవ్వరి కాలు పట్టుకొని లారీలు ఇడుపించుకున్నది మరిచావ అన్నారు. నాకు అంటే గతి లేక తెలుగు దేశంలో వున్న కమ్యూని పార్టీలో ఎవరైనా వుంటారా అని కార్యకర్తల దగ్గర అన్నది వాస్తవము కాదా అన్నారు. నీ ఆస్తులు ఎక్కడ పోలేదు నకిలీ ఆస్తులు బాగా పెంచుకున్నవు అన్నారు.2004 వ సంవత్సర ములో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఆయిన తర్వాత పులివెందులకు ఎన్నో అభివృద్ధి పనులు చేశారు అని వేలాది కుటుంబాలకు ఉపాధి కలిపించినందు వలన తెలుగు దేశం పార్టీ అభ్యర్థికి ఓటు బ్యాంక్ తగ్గినాయి తప్ప సతీష్ రెడ్డి వల్ల కాదన్నారు. సతీష్ రెడ్డి కుటుంబా చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని రాష్ట్ర ప్రభుత్వము పులివెందుల మెడికల్ కళాశాలను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంబిస్తే చంద్ర బాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మెడికల్ కళాశాలను రద్దు చేసిన మెడికల్ కళాశాల బస్ షల్టర్ ప్రాంగణం ప్రారంబించటము నీకు సిగ్గు గా లేదా అన్నారు. సతీష్ రెడ్డి గురించి విమర్శలు చేసేముందు నీ గురించి తెలుసు కుంటే మంచిది అన్నారు.నిన్నటి ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి మెజారిటీ తగ్గింది అని నీవు మాట్లాడావు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు ఏ విదంగా జరిగింది అంధరికి తెల్సిందే అని అందులో బాగంగా జగన్మోహన్ రెడ్డికి మెజారిటీ తగ్గిందన్నారు.

## క్షయ వ్యాధి నివారణ అవగాహన ర్యాలి.



ర్యాలీ లో పాల్గొన్న వైద్యులు అన్సారి, సిబ్బంది

చిట్వేలి, మార్చి 24, ప్రభాతవార్త :

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మం డల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అన్సారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యులు అన్సారి మాట్లాడుతూ మూడు వారాలు పైబడి దగ్గు, బరువు తగ్గడం,చలి జ్వరం, ఆయాసం లాంటి లక్షణాలు ఉన్నప్పుడు అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించి వారు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలన్నారు. అంటువ్యాధి కావున క్షయగ్రస్తులు కుటుంబ సభ్యు లకు దూరం ఉండడం, సరైన నిద్ర, సమతుల్య ఆహారం,వ్యాయామం నిర్వ హించాలన్నారు. క్షయ పరీక్ష, మందులతో పాటు కొంత నగదును ప్రభుత్వం బాధితునికి అందిస్తుందన్నారు. భయాన్ని వీడి చికిత్స పొందితేనే ప్రాణాంతక మైన ఈ క్షయ వ్యాధి నుంచి రక్షణ ఉంటుందని వైద్యులు అన్సారి తెలియపరి చారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ విజయకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## ఆవుపాలు ఆరోగ్యానికి మంచిది

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త :



స్వచ్ఛమైన పల్లెపాలు ప్రజలకు అందించాలన్న ఉ ద్దేశంతో మదూరు అర్జున్ మదూరు రాజేష్ లు ఏర్పాటు చేసిన శివ గంగా డైరీ ఫామ్ ను ఎ మ్మెల్యే నంద్యాల వరదరా జు రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజ లు నిర్వహించి భవిష్యత్తులో స్వచ్ఛమైన పాలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. నిర్వాహకులు మదూరు అర్జున్ మాట్లాడు తూ స్వచ్ఛమైన పల్లెపాలు అందించడమే లక్ష్యంగా శివగంగా డైరీ ఫామ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రస్తుతం ఉన్న మార్కెట్లో ధర కంటే సరసమైన ధరలో ప్రజలకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకొని మా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో చెన్నంరాజుపల్లె సర్పంచ్ రాజువారి వెంకటసుబ్బ య్య, రామనూరు రామకృష్ణ మఠం కృష్ణారెడ్డి, వెంకటరమణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు డ్యాన్స్‌ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

### టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త :



ముదివేడు దండుమారెమ్మ జాతరలో నగ్నంగా రికార్డు డ్యాన్సులు నిర్వహించిన నిర్వాహకులపై కఠి న చర్యలు తీసుకోవాలని రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసి న విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రికా ర్డు డ్యాన్స్‌లు నిర్వహించిన వైసిపి నాయకులపై నా మమాత్రపు కేసులు పెట్టి పోలీసులు చేతులు దులు పుకోవడం సమంజసం కాదన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా పడమటి మండలా ల్లో సిటిఎం జాతర తరువాత గొప్పగా జరిగే ముదివేడు దండుమారెమ్మ జా తరకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు విచ్చేస్తారన్నారు. సాంప్రదాయాలకు విరు ద్ధంగా కొంతమంది వైసిపి నాయకులు నగ్నంగా రికార్డు డ్యాన్స్, డిజే డ్యాన్సు లు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇలాంటి అసభ్యఘట నలపై పోలీసులు చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి వాటిని ప్రోత్సహించదు అన్నారు. అక్కడి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా చూడాల న్నారు.

## ఆటోడ్రైవర్లకు గుర్తింపుకార్డులుః ఎస్ఐ రామకృష్ణ

గాలివీడు, మార్చి 24(ప్రభాతవార్త):

వాహనాల తనిఖీ సమయంలో ఆటోడ్రైవర్లకు సంబంధించిన విషయాలను సులువుగా తెలుసుకునేందుకు వీలుగా గుర్తింపుకార్డులను పంపిణీ చేసినట్లు ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు. సోమవారం గాలివీడు పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఆటో డ్రైవర్లకు గుర్తింపుకార్డుల పంపిణీలో భాగంగా ఆయన కొన్ని సూచనలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ముందు సీట్లో ప్రయాణీకులను కూర్చోబెట్టుకుంటే స హించేది లేదన్నారు. ఆటోలో గుర్తింపుకార్డులు కచ్చితంగా అతికించాలన్నారు. అంతేగాక ప్రతీ ఆటో వెనుకాల క్యూఆర్ కోడ్ స్టిక్కర్‌ను అతికించడంతో ఆ టోడ్రైవర్ల సమాచారం, ఫోన్ నంబర్, ఇతర వివరాలు సులువుగా తెలుసుకోవ చ్చున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సరస్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

గాలివీడు, మార్చి 24(ప్రభాతవార్త):

సరస్(సేవ్ అల్ రీచ్ ఆల్) స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆ సంస్థ ఛైర్మన్ జ్యోతి తెలి పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసి 18 నుం డి 35 సంవత్సరాల వయస్సు వారు గేటు వద్ద 108 కార్యాలయం నీళ్ల ట్యాం క్ ప్రక్కన ఉన్న కార్యాలయంలో అర్హులైన అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. శిక్షణ కాలం 90 రోజుల పాటు సాగుతుందని వారు స్పష్టం చేశా రు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. మరింత సమాచారం కోసం సెల్ నంబర్ 7569171405ను సంప్రదించాలన్నారు.

## క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటించండి

రైల్వే కోడూరు మార్చి 24 ప్రభాతవార్త

క్షయ వ్యాధులు పట్ల తగిన జాగ్రత్తలు తోపాటు మాస్కులు తప్పక వాడాలని రైల్వే కోడూరు ప్రభుత్వాసుపత్రి వైద్యులు బ్రహ్మకుమారి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి మాట్లాడుతూ తప్పని సరిగా వ్యాధిగ్రస్తులు తగిన జాగ్రత్తలతో పాటు మాస్కులు వాడాలని లేని పక్షం లో కూడా ఇతరులకు కూడా ఈ వ్యాధి ప్రభలే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఆశా వర్కర్లు క్షయ వ్యాధి గ్రస్తుల పట్ల పూర్తిగా అవగా హన కలిగి ఉండడం లేదని వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం లేదని ఆమె అన్నారు. పట్టణంలో ఈ కేసులు ఎక్కువగా వస్తున్నాయని పూర్తిస్థాయిలో తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వ్యాధి ప్రభులే అవకాశం ఎక్కువగా ఉందని బ్రహ్మకుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గురు మహేష్ , డాక్టర్ సాయి ఎన్జీవో అధ్యక్షులు పోలిచర్ల ఓబులేష్ ఆశా వర్కర్లు సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.



## నిమ్మనపల్లె మండలంలో మరో మారు కేబుల్‌వైరు చోరీలు

నిమ్మనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలో మరోమారు కేబుల్‌వైర్లు దుండగులు మరోమారు చోరీచేశారు. ఆదివారం అర్ధరాత్రి వెంగంవారి కురవపల్లె, సింగంవారిపల్లె రైతులకు చెందిన 25వ్యవసాయ బోర్లు వద్ద రూ.3లక్షల విలువ చేస్తే 2వేల మీటర్ల కేబుల్‌వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసి తీసుకెళ్ళినట్లు రైతులు తెలిపారు. ఈమేరకు పోలీస్‌స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేశారు.

## పాస్‌పోర్టు పోయినది

షేక్ మహమ్మద్ ఖాసిం తండ్రి షేక్ ఖాదర్ బాషా,డోర్ నెంబర్ 9/115 బొడెద్దులపల్లి గ్రామం చింతకొమ్మదిన్నె మండలం వైయస్సార్ కడప జిల్లా, ఏపి, నా పాస్ పోర్ట్ నెంబర్ U1755252 ఆర్ టి ఓ ఆఫీస్ దగ్గర పోయినది దొరికినచో తెలుపగలరు. సెల్ : 9391865115

# ట్రేడ్ లైసెన్స్ పెంచడం సంపద సృష్టించడంలో భాగమా

## వైసిపి మున్సిపల్ కౌన్సిలర్ల ఎద్దేవా






ప్రొద్దుటూరు, మార్చి 24, ప్రభాతవార్త

పురపాలక సంఘం పరిధిలోని 152 రకాల వ్యాపారాలకు ట్రేడ్ లైసెన్స్ పెంచుతూ అజెండా లో పొందుపరచిన అంశాన్ని లేవనెత్తుతూ సంపద సృష్టించడం అంటే ట్రేడ్ లైసెన్సులు పెంచడమా అని వైసిపి మున్సిపల్ కౌన్సిలర్లు ఎద్దేవా చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ పాలక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలో పేర్కొన్న 8 అంశాలలో 6 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించగా, 5వ అంశం షాప్ లీజ్ విషయంలో లీజ్ హక్కు రద్దు చేసి, తిరిగి వేలానికి వెళ్లాలని పేర్కొనగా వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ లీజుదారుడు కోరుకున్న ప్రకారం బకాయిలు చెల్లించేందుకు గడువు ఇవ్వడంతో పాటు, అతనికే లీజ్ కొనసాగించాలని సూచించారు. కోర్టుకు వెళ్లడం, లీజ్ రద్దు చేయడం వలన మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతుందని తెలిపారు. అదేవిధంగా 7వ అంశంలో పొందుపరిచిన ట్రేడ్ లైసెన్స్ పెంపు విషయంలో వైసీపీ కౌన్సిలర్లు ఈ అంశాన్ని టిడిపి కౌన్సిలర్ల సూచన మేరకు చేర్చారా లేక చైర్మన్ కానీ, వైసీపీ కౌన్సిలర్ల సూచన మేరకు చేర్చారా, లేక కూటమి ప్రభుత్వ సంపద సృష్టిలో భాగమా లేక అధికారులే స్వయంగా చేర్చారా స్పష్టం చేయాలని అధికారులను కోరారు. గత 15 సంవత్సరాలుగా పెంచని ట్రేడ్ లైసెన్స్ ప్రస్తుతం పెంచడానికి కారణమేమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా సంపద సృష్టించడంలో భాగమేనా అని ప్రశ్నించారు. గతంలో కన్నా ఎంత శాతం పెంచారో తెలపాలని కోరారు. కాగా తమను వార్డు ప్రజలు ప్రశ్నిస్తారని తమకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గైర్హాజరీ కారణంగా అధికారులు సమాధానం ఇవ్వని కారణంగా ఈ అంశాన్ని వాయిదా వేశారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో కొర్రపాడు రోడ్డులో కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ప్లాట్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలని కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, సుబ్బారెడ్డి తెలిపారు. అదేవిధంగా గత కొన్ని రోజుల నుండి పట్టణంలో ఆటోల ద్వారా పన్ను బకాయిలు చెల్లించాలని ప్రచారం చేయిస్తున్న నేపథ్యంలో ఎంత బకాయిలు వున్నాయని వైస్ ఛైర్మన్ సి.ఎస్. ఖాజా మోహిద్దీన్ ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు స్పందిస్తూ దాదాపు 14 కోట్ల రూపాయలు రావాల్సి వుండగా, 11 కోట్ల మేర వసూలు అయినట్లు తెలిపారు. కాగా ఈ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తో సహా టిడిపి కౌన్సిలర్లు ఎవరూ హాజరు కాకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్ పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

తొగురుపేట గ్రామ నివాసి గుని శెట్టి రమణయ్యకి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 49,984/ చెక్కును సోమవారం భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ బాధితునికి అందజేశారు. గత నెలలో ఈయనకు ఆర్థికంగా సహాయం చేయాలని జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ కి విన్నవించగా ఆయన వినతికి స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయానికి నేరుగా ఉత్తరం రాశారు. దానికి స్పందించిన ముఖ్య మంత్రి గుని శెట్టి రమణయ్యకీ ముఖ్య మంత్రి సహాయ నిధి కింద ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బి జె పి ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, బిజెపి నాయకులు షబ్బీర్ అహ్మద్, మస్తానయ్య, ఆదినారాయణ, అరుణాచలం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు శిక్షణా తరగతులు

ముద్దనూరు, మార్చి 24,ప్రభాతవార్త:



మండలంలోని యామవరం గ్రామంలో సోమవారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో పోషణ బీ పడాయి బీ అంగనవాడి టీచర్లకు మూడు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగినది. ఈ శిక్షణలో 03 పిల్లల నవచేతన,3 6 పిల్లల ఆధార్ శిలా, గురించి అంగన్వాడి టీచర్లకు అవగాహన కలిగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉమారాణి, భారతి మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 77 ను రద్దు చెయ్యాలి

ఎడ్యుకేషన్, మార్చి 24 ప్రభాతవార్త :



పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న జీవో నెంబర్ 77 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చెయ్యాలనీ పిఆర్ఎస్ వైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు అనంతరం ఆర్డీఓ పి.జాన్ ఇర్విన్ పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ గత వైయస్సార్సీపి ప్రభుత్వం 2020 డిసెంబర్లో ప్రైవేట్ యూనివర్సిటీలు, పీజీ సెంటర్లు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలో, పీజీ, ఎంబీఏ, ఎంసీఏ లాంటి టెక్నికల్ కోర్సులు చేసే వారికి ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వబోమని గత రాష్ట్ర ప్రభుత్వం చీకటి జీవో నెంబర్ 77 ను విడుదల చేయడం జరిగింది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కొన్నివేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. యువగలం పాదయాత్ర సందర్భంగా, ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మేము అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 77 ను రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్ర బాబు, పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా నాయకులు భరత్, హర్ష, దామోదర్, మురళి క్రిష్ణ, శివ పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీ

పుల్లంపేట ;మార్చి 24 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్యాధికారి మనోజ్ చంద్ర ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ ర్యాలీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్యాధికారి మనోజ్ చంద్ర మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు వస్తే దగ్గుతోపాటు జ్వరం రావడం బరువు తగ్గడం ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనబడితే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గల్ల పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మందులు ఉచితంగా క్షయ వ్యాధిగ్రస్తులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. మనందరి పంతం టీ బిఅంతం టిబి ఓడిపోతుంది దేశం గెలుస్తుంది చేయి చేయి కలుపుదాం టి బితరిమి కొడదాం డివోటిఎస్ క్షయ రోగి ఆరోగ్యానికి రక్ష అను నినాదాలతో ఈ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎం హరో హరమ్మ, సూపర్వైజర్ కుమారి ఫార్మసిస్ట్ కిష్టయ్య , హెల్త్అసిస్టెంట్ సుబ్బారెడ్డి శరత్ చంద్ర రాజు ,ఏఎన్ఎం లో, వైద్య సిబ్బంది తదితరులుపాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించినందుకుగాను స్థానిక లాబ్ టెక్నీషియన్ ప్రసన్నకుమార్ ఎంఎల్ హెచ్పి కోటేశ్వరయ్య, ఏఎన్ఎం కళావతి,, ఆశ సునీత, క్షయ వ్యాధి ప్రోగ్రాంఅధికారులు చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు.

# క్షయ వ్యాధి భయంకరమైన అంటు వ్యాధి

సుండుపల్లి, మార్చి 24, ప్రభాతవార్త:



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సుండుపల్లి నందు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవము ను డాక్టర్ ఫర్హానం ఆధ్వర్యంలో జరిగింది. ఆమె మాట్లాడుతు క్షయ వ్యాధి అనేది ఒక భయంకరమైన అంటు వ్యాధి అని, దాదాపు 7000 సంవత్సరాలనుండి మానవాళిని పట్టిపీడించుకు తింటున్న ఒక మహమ్మారిని అంతం చేయాడానికి"రాబర్ట్ కోచ్ "అనే శాస్త్రవేత్త విజయం సాధించినరోజు 1882 మార్చి 24ను ప్రపంచ క్షయ నివారణోత్సవ దినంగా జరుపుకుంటారుని తెలియజేసారు. 1882 మార్చి 24 న రాబర్ట్ కోచ్ క్షయవ్యాధికి కారకమైన "మైకో బాక్టీరియాట్యూబర్ క్లోసిస్ "ను కనుకొనడంతో క్షయవ్యాధి నిర్మూనకునాంది పలికాదని, అంతేకాకుండా కలరా, ఆంథ్రాక్స్ కారకాలనూ రాబర్ట్ కోచ్ కనుగొనడంతో వాటిని విజయవంతంగా నిర్మూలించగలిగారని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఎంఇఒ రవీంద్ర నాయక్, శివ కుమార్, మెడికల్ సూపర్ వైజర్లు, నర్సులు, ఆశవర్కర్లు హాస్పిటల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం

బ్రహ్మంగారిమఠం మార్చి 24, ప్రభాతవార్త



ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠం లోని ప్రాథమిక వైద్యశాల సిబ్బంది పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో క్షయ వ్యాధి సోకినా భయపడనవసరం లేదన్నారు.ప్రస్తుతం క్షయ వ్యాధికి మందులు ఉన్నందు వలన వ్యాధిని బట్టి సక్రమంగా మూడు నెలలు గాని ఆరు నెలలు గాని వాడితే కచ్చితంగా నయమవుతుందని ఆయన అన్నారు.క్షయ వ్యాధి సోకిన వారు ముఖ్యంగా చిన్న పిల్లలకు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య,ల్యాబ్ టెక్నీషియన్ బివి.రమణ,హెల్త్ అసిస్టెంట్లు ఏ.జోత్స్నా,విజయలక్ష్మి,స్టాఫ్ నర్స్ రామలక్ష్మమ్మ,సెకండ్ ఏఎన్ఎం లలితమ్మ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి గణిత పరీక్ష ప్రశాంతం

రామసముద్రం మార్చి 24 ప్రభాతవార్త

పదవతరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం గణితం పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మండలంలో గణితం పరీక్ష 503 మంది రాయాల్సి ఉండగా499 మంది విద్యార్థులు హాజరయ్యారని 4 గురు విద్యా ర్థులు గైర్హాజరైనట్లు అయ్యారని ఎం ఈవో 2ఆంజనేయులు, ఎచ్ ఎం చిట్టిబాబు, మునిస్వామి నాయక్ తెలిపారు. కాగా ప్లైయింగ్ స్క్వాడ్ అధికారి మండలంలో మూడు పరీక్షా కేంద్రాలు తనిఖీ చేశారు. ఎస్సై జి రవికుమార్, సిబ్బంది శ్రీనివాసులు, వైద్యాధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపట్టారు.

# ముగ్గురికి బాస్ రాష్ట్ర కమిటీలో స్థానం

## హర్షం ప్రకటించిన స్థానిక బాస్ శ్రేణులు

మదనపల్లి, మార్చ్ 24 ప్రభాతవార్త



ఆదివారం గుంటూరు నగరరంలోని ఒక "ప్రైవేట్ హోటల్" కాన్ఫరెన్స్ హాల్ నందు, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) స్టేట్ కమిటీ ఎన్నిక ప్రమాణ స్వీకారం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. బాస్ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ ఆధ్వర్యంలో, బాస్ కేంద్ర కమిటీ ప్రతినిధులు దుర్గం సుబ్బారావు, కె.వి. రమణల పర్యవేక్షలో ఎన్నుకున్న ఈ కమిటీలో, మదనపల్లె డివిజన్ కు చెందిన ముగ్గురికి చోటు దక్కింది. ఇందులో ఒకరు తంబళ్లపల్లి నియోజకవర్గం, పెద్దమండ్యంకు చెందిన ముత్యాల మోహన్ కాగా, మరో ఇద్దరిలో మదనపల్లె నియోజకవర్గానికి చెందిన నీరుగట్టి రమణ, టి.ఎ. పీర్ బాషాలు ఉన్నారు. కొత్త కమిటీలో ముత్యాల మోహన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, నీరుగట్టి రమణ రాష్ట్ర కోశాధికారిగా, టి.ఎ. పీర్ బాషా రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వీరు ముగ్గురూ గత పదిహేను ఏళ్లగా సామాజిక ఉద్యమాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. మదనపల్లె డివిజన్ నుండి ముగ్గురికి రాష్ట్ర కమిటీలో పదవులు దక్కడంపై స్థానిక బాస్ శ్రేణులు హర్షం ప్రకటించారు. హర్షం ప్రకటించి, శుభాకాంక్షలు తెలిపిన వారిలో చాట్ల బయన్న, సొన్నికంటి రెడ్డెప్ప, తలారి కృష్ణ, బురుజు రెడ్డిప్రసాద్, మహేంద్ర, బండకోట రవి, బి. నరసింహులు, తదితరులు కలరు. ఈసందర్బంగా రాష్ట్ర కమిటీకి ఎన్నికైన మోహన్, రమణ, పీర్ బాషాలు మాట్లాడుతూ తమకు ఇంత గొప్ప అవకాశం కల్పించిన బాస్ అధినేత పీటీయం శివప్రసాద్ కు, బాస్ రాష్ట్ర స్థాయి ప్రతినిధులకు కృతజ్ఞతలు చెప్పుకున్నారు. అందరి సహకారంతో బాస్ సంస్థను బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని చెప్పారు. అంతకు ముందు నూతన కమిటీ ప్రతినిధులు భారత రాజ్యాంగ పీఠిక ముందు నిలబడి ప్రమాణస్వీకారం చేశారు.

# ప్రపంచ క్షయ వ్యాధి అవగాహన ర్యాలీ

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త :



ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్బంగా జిల్లా ఆసుపత్రి నందు జెండా ఊపి అవగాహనా ర్యాలీ ప్రారంభించిన అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతు ప్రతి సంవత్సరం మార్చి 24 వ తేది ఈ క్షయ వ్యాధి దినోత్సవం చేస్తారని, క్షయ వ్యాధి అంతం మనందరి పంతం అని, క్షయ వ్యాధి అంటువ్యాధి అని, క్షయ రోగి దగ్గినపుడు, తుమ్మినపుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయని, రెండు వారంలు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గుట, ఆకలి తగ్గడం మొదలగు లక్షణాలు వున్నవారు వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గళ్ళ పరీక్ష,ఎక్స్ రే, ఆధునికమైన సిబి నాట్ చేయించుకోవాలని, క్షయ వ్యాధి వుంది అని తెలితే వారు 6నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే ఈ వ్యాధి పూర్తిగా నయమగునని కావున ప్రజలందరూ క్షయ వ్యాధి రహిత దేశంగా చేసేలా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్తి డాక్టర్స్ ఆసిఫ్, సూర్య నాగలక్ష్మి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాణెమ్మ, డిపియం శివ శంకరయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, రేడియోగ్రాఫర్ రామచంద్ర, టిబి సూపర్ వైజర్స్ రాజారత్నం ,హుస్సేన్, స్టాఫ్ నర్సెస్, టిబి మరియు ఏఆర్టి సిబ్బంది, ఆశ మరియు ట్రైనింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# పోషణ్ భీ పడాయి భీ అంగన్వాడి సెంటర్లకు శిక్షణ

మైదుకూరు, మార్చి 24, ప్రభాతవార్త:



పట్టణంలో వెలుగు ఆఫీస్ నందు పోషణ్ భీ పడాయి భీ అంగన్వాడి సెంటర్ల శిక్షణలో రెండవ బ్యాచ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో 06 సంవత్సరాల పిల్లలకు ఏ విధంగా విద్యను మరియు పోషణలను అందించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల అభివృద్ధికి ఏ విధంగా తోడ్పాటు అందించాలి. వంటి పలు అంశాలు కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఐసిడిఎస్, సిడిపిఓ, శ్రీదేవి మాట్లాడుతూ అంగన్వాడీలను అభ్యాస కేంద్రాలుగా మార్చాలని చిన్నారులకు సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు ప్రాథమిక విద్యను కూడా నేర్పే కేంద్రాలుగా అంగన్వాడి సెంటర్లను తీర్చిదిద్దడమే పోషణ్ భీ, పడాయి భీ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెసిలిటేటర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జె.ప్రశాంతి, జె. శ్రీదేవి, కె.ఓబులమ్మ, మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2030 నాటికి T.B అంతం మన పంతం.

తొండూరు మార్చి 24 (ప్రభాతవార్త):



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు మరియు బూచుపల్లి గ్రామము నందు డాక్టర్ రేష్మా ఆధ్వర్యంలో తొండూరు యందు ప్రజలు, సిబ్బంది తో కలిసి ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలీలో క్షయ అంతం మన పంతం. 2030 నాటికి క్షయ వ్యాధి నీ అంతం చేస్తామన నినాదాలు చేసారు,రెండువారాల మించి దగ్గు,సాయంత్రం పూట జ్వరం ,ఆకలి మందగించటం ,బరువు తగ్గటం,గళ్ళ లో రక్తం పడటం లాంటి లక్షణాలు ఉన్న యెడల దగరిలోని ఆసుపత్రి యందు గళ్ళ పరీక్షలు చేయించాలి, జబ్బుకు ఉచితంగా మందులు లభిస్తాయని,పూర్తిగామింగాలని పోషకాహారం తీసుకోవడం ద్వారా మందులు బాగా పనిచేస్తాయని తెలిపారు. క్షయ వ్యాధికి మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. అందరూ కలిసి కృషి చేసి భారత దేశం నుండి క్షయ వ్యాధిని తరిమి వేస్తామని తెలిపారు.ఈ కార్య క్రమంలో విజయ సి.హెచ్.ఓ, హెల్త్ హెడ్యుకేటర్ మల్లయ్య, సూపర్వైజర్ శశికళ, పంచాయతీ కార్యదర్శి బాబు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశాకార్య కర్తలు పాల్గొన్నారు.

# కెజిబివి పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బ్రహ్మంగారిమఠం మార్చి 24, ప్రభాతవార్త:

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను 6 వ తరగతి ప్రవేశానికి మరియు 7,8,9 తరగతులలో మిగిలి ఉన్న సీట్లకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ అనూష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 22 నుండి ఏప్రిల్ 11 తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని అనాధలు, బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బిపిఎల్ బాలికలు మాత్రమే ఈ ప్రవేశాలకు అర్హులు అని పేర్కొన్నారు ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కు పరిగణించబడతాయని ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందన్నారు.

# క్షయవ్యాధిని ఆదిలోనే గుర్తించాలి

వాల్మీకిపురం, మార్చి 24. ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

క్షయవ్యాధి లక్షణాలను ఆదిలోనే గుర్తిస్తే నివారణ మార్గం సులభతరమోతుందని డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ రమేష్ బాబు అన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని టీవీ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీ పద్మావతి హెల్త్ సర్వీస్ సొసైటీ ద్వారా క్షయవ్యాధిగ్రస్థులకు ఉచితంగా పౌషకాహా కిట్లను పంపిణీ చేశారు. అనంతరం క్షయవ్యాధిగ్రస్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేప్పారు. అలాగే వైద్యులు సూచనల మేరకు క్రమం తప్పకుండా రోగులు మందులను తీసుకుంటే నిర్ణీత కాల వ్యవధిలో క్షయవ్యాధిని నివారించవచ్చునని సూచించారు. మందులతో పాటు రోగులు సకాలంలో పౌషకాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం ముక్తభారత్ గ్రామ పంచాయతీలుగా ఎన్నికైన సందర్భంలో అక్కడ పని చేస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవికుమార్, సోని, శివాని, హిమబిందు, స్వాతి, సోమశేఖర్, సరిత, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ గేటు ద్వారా రూ 3.95 లక్షల ఆదాయం

తంబళ్లపల్లె మార్చి 24 ప్రభాతవార్త ః



డిఎల్పివో ఆధ్వర్యంలో జరుగుతున్న వేలం పాట

తంబళ్లపల్లె పంచాయితీ బస్టాండ్ గేటు మరియు దినసరి కూరగాయలు మార్కెట్ల వేలం పాటల ద్వారా రూ 3.95 లక్షల ఆదాయం సమకూరినట్లు డిఎల్పిఓ నాగరాజు తెలిపారు. సోమవారం డిఎల్పిఓ, ఈఓఆర్డి దిలీప్కుమార్నాయక్, సర్పంచ్ నీలూ మైనుద్దీన్, ఎంపీటీసీ కరీం ఆధ్వర్యంలో కార్యదర్శి రామకృష్ణ బస్టాండ్ గేటు మరియు కూరగాయల దినసరి మార్కెట్ బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటల్లో సిద్దారెడ్డిగారి పల్లెకు చెందిన కే మహేష్ రూ 3.95 లక్షలకు పాట దక్కించుకున్నారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ నాగరాజు మాట్లాడుతూ పంచాయతీకి వచ్చిన నిధులను అభివృద్ధి పనులకు వినియోగించాలని సూచించారు. పంచాయతీలో వీధిలైట్లు, పారిశుధ్యం, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పన పై దృష్టి సారించి పన్నుల వసూళ్లలో చొరవ చూపాలని ఆదేశించారు. ఈ వేలం పాటలలో పరసతోపు పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసులు, కార్యదర్శి సోమశేఖర్, పద్మావతి, భాస్కర్,వేలం పాట దారులు పురుషోత్తం, ఆనంద్ రెడ్డి, ఆకుల రెడ్డప్పరెడ్డి, జనసేన నరసింహులు పాల్గొన్నారు.

# పిల్లలను బాల కార్మికులుగా చేయడం చట్టరీత్యా నేరం

ముద్దనూరు, మార్చి 24, ప్రభాతవార్త:

పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని కార్మిక శాఖ అసిస్టెంట్ ఆఫీసర్ ఎవి ప్రసాద్ అన్నారు. కార్మిక శాఖ,మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నాడు పట్టణంలోని బాల కార్మికులను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు, పలు దుకాణాలు సిమెంటు ఇటుకలు తయారీ కేంద్రాలను చిన్న తరహా కర్మాగారాలను తనిఖీలు చేశారు.ఆయన మాట్లాడుతూ బడికి వెళ్లాల్సిన ఈడు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాలుగు రోడ్ల సమీపంలో ఉన్న రెండు దుకాణాల్లో ఇద్దరు బాల కార్మికులను గుర్తించి వారి వివరాలు సేకరించినట్లు చెప్పారు.దుకాణదారులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ జి.మహేష్, సచివాలయం మహిళా పోలీసులు ఆకాంక్ష, శివజ్యోతి పాల్గొన్నారు.

# బాలుడికి తీవ్ర గాయాలు

మైదుకూరు, మార్చి 24, ప్రభాతవార్త:

మైదుకూరు శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి దేవర మహోత్సవంలో భాగంగా శనివారం రాత్రి పెద్దమ్మ, చిన్నమ్మ ఊరేగింపు లో అపశ్రుతి చోటు చేసుకుంది. బాణాసంచా కాలుస్తూఉన్న సమయంలో చరణ్ 13 ఏళ్ల బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. పలువురు మహిళలు గాయపడ్డారు.చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో వైద్యం చేస్తున్నారు.అతని పరిస్తితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు సమాచారం. దేవర మహోత్సవం ఊరేగింపు కార్యక్రమంలో ఆకతాయిల దుశ్చర్య వల్ల ఆ బాలుడికి శాపంగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు.

## క్షయ రహిత సమాజ నిర్మాణానికి

# సమిష్టిగా కృషి చేద్దాం

పీలేరు మార్చి 24 ప్రభాతవార్త :

క్షయ రహిత సమాజ నిర్మాణం కోసం సమిష్టిగా కృషి చేద్దామని, అందుకు టిబి వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండడం చాలా ముఖ్యమని పీలేరు ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా పీలేరులో నిర్వహించిన ర్యాలీ, అవగాహన సదస్సులకు డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి గ్రస్తుల పట్ల వివక్షను వీడి సమిష్టి కృషితో దాన్ని అంతం చేద్దామని పిలుపునిచ్చారు. తలుపుల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ మనుషులెవరికైనా టిబి రావడం సహజమని, దాన్ని అధిగమించడం రోగి బాధ్యతని, అలాంటి వారికి సకాలంలో చికిత్స అందించి సహకరిద్దామని కోరారు. తెమడతో కూడిన దగ్గు, ఛాతినొప్పి, రెండువారాలుగా దగ్గు, బరువుతగ్గడాన్ని టిబి లక్షణాలుగా అనుమానించి దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాధి నిర్ధారణ చేసుకుని, తదుపరి చికిత్స పొందాలని సూచించారు. తర్వాత టిబి వ్యాధిగ్రస్తులకు మెరుగైన సూచనలు, సలహాలతో డాట్ సేవలందించిన 25 మంది వివిధ స్థాయిలోని ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందికి ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ సరస్వతమ్మ, డాక్టర్ నాగవేణి, డాక్టర్ కేశవులు, డాక్టర్ కరీముల్లా, డాక్టర్ చంద్ర శేఖర్ నాయక్, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ మల్లికార్జున, షరీఫ్ జాన్, పవన్, మిహన్, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రం జ్ఞాపిక అందజేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

# ఉదాసీనత చూపితే ఇండ్లకు వెళ్లడం ఖాయం

తంబళ్లపల్లె మార్చి 24 ప్రభాతవార్త ః



ఉపాధి పై సూచనలు ఇస్తున్న ఎంపీడీవో

ఉపాధి హామీలో భాగంగా జరిగే పనులలో ఉదాసీనత చూపితే క్షేత్రసహాయకులు ఇండ్లకు వెళ్లడం ఖాయమని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన ఏపీఓ అంజనప్పతో కలిసి ఎఫ్.ఎలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉపాధి హామీలో నిర్దేశించిన ఇంకుడు గుంతలు, ఫారం పాండ్ల పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో క్షేత్ర సహాయకులు పర్యవేక్షణ లోపం లేకుండా ఎక్కడ అవినీతికి చోటు లేకుండా చూసుకోవాలని భవిష్యత్తులో ఉన్నతాధికారుల తనిఖీల్లో వ్యత్యాసం లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం సైతం ఉపాధి హామీ పనులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారని క్షేత్ర సహాయకులు గుర్తెరిగి మసలుకోవాలన్నారు. ఈ సమీక్షలో టెక్నికల్ అసిస్టెంట్ శంకర, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలపై అసత్య ప్రచారం తగదు

ప్రొద్దుటూరు, మార్చి 24, ప్రభాతవార్త



శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలపై కొంతమంది చేస్తున్న అసత్య ప్రచారాలు చేయడం తగదని కళాశాల కరస్పాండెంట్ అర్కట వేముల హరినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల గత 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కళాశాలలో ఉన్నటువంటి సౌకర్యాలు విద్యా విధానాలను బట్టి కళాశాలకు పర్మినెంట్ అఫిలియేషన్ రావడం జరిగిందన్నారు.యూజీసీ నుంచి 2(ఎఫ్),12(బి) కూడా రావడం జరిగిందని, విద్యా ప్రమాణాలలో మెరుగైన విధానాలు అవలంబిస్తున్నందుకు న్యాక్ నందు బి ప్లస్ ప్లస్ గుర్తింపు కూడా వచ్చిందన్నారు.ఇవన్నీ సాధించడం వలన కళాశాలకు అటానమస్ గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. అటానమస్ అనునది యూజీసీ నుంచి వచ్చినటువంటి కళాశాలకు ఒక హోదా ఇలా కళాశాల దినదినాభివృద్ధి చెందుతూ వెళ్తున్న క్రమంలో కొంతమంది మా కళాశాలపై అసత్య ప్రచారం చేయుచున్నారన్నారు.మేము అడ్మిషన్లు చేసుకునే సమయంలో ఇలా అసత్య ప్రచారము చేస్తూ కళాశాల యొక్క మంచి పేరును చెడగొడుతున్నారన్నారు. ఇదంతా మూడవ వ్యక్తి కి లాభం చేకూరే ల చేస్తున్నారు తప్ప ఈ అసత్య ప్రచారంలో నిజం లేదన్నారు.ఇలా అవాకులు చవాకులు చేస్తున్న వారిపై న్యాయ పరమైన చట్ట పరమైన పోరాటం చేస్తామన్నారు.ప్రొద్దుటూరులో అటానమస్ సాధించిన ఏకైక కళాశాల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అని చెప్పుటకు చాలా సంతోషంగా ఉందని, విద్యార్థిని విద్యార్థుల విధానాల్లో మరింత అభివృద్ధి పరమైనటువంటి టైం టేబుల్ ద్వారా వారికి విద్యతో పాటు ప్లేస్మెంట్స్ కూడా వచ్చేలా కంపెనీలను కళాశాలకే పిలిపించి రిక్రూట్మెంట్ చేస్తూ డిగ్రీ విద్యతోనే ఉద్యోగాలు కూడా సాధించగలమని నిరూపిస్తున్న క్రమంలో ఇటువంటి అసత్య ప్రచారాలను ఎవరు నమ్మవద్దని అందరికీ తెలియజేస్తున్నామన్నారు.

# కమిషన్ నివేదికను పరిశీలించాలని వినతి

కడప మార్చి 24 ప్రభాతవార్త:

జనాభా ప్రాతిపదికన ఎబిసి గ్రూపులుగా చేస్తూ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో మాదిగలకు సమన్యాయం జరగలేదని, ఎస్సీ జనాభా కులాల వారిగా గణాంకాలను ప్రభుత్వం స్వేత పత్రం విడుదల చేయాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉప సంఘం మరోసారి కమిషన్ నివేదికను పరిశీలించాలని ఎపి ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా మాదిగలకు రాజ్యాంగ పరమైన రిజర్వేషన్లు దక్కకుండా పోవడంతో మాదిగలు దండోర సంఘాలు స్థాపించి అనేక పోరాటాలు చేసి ఎబిసి వర్గీకరణ చేయాలని కోరామని గుర్తు చేశారు. మాదిగలకు జరుగుతన్న అన్యాయాన్ని మంత్రి వర్గ ఉప సంఘం పునః పరిశీలించి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి మాదిగలకు సమాన రిజర్వేషన్ జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు పలూరు రామయ్య, చాపాడు బాల నరసింహులు, బూచుపాటి రామాంజనేయులు, జయన్న, సుంకేసుల సుబ్బయ్య పాల్గొన్నారు.



# సంత, చేపల చెరువు వేలం పాటలు

తంబళ్లపల్లె మార్చి 24 ప్రభాతవార్త ః

కోసువారిపల్లిలో 26 బుధవారం వారపు సంత, బయమ్మచెరువు చేపల చెరువు బహిరంగ వేలంపాటలు జరుగుతాయని కార్యదర్శి బి శ్రీనివాసరావు, సర్పంచ్ విజయలక్ష్మిలు తెలిపారు. పాటదారులు వారపు సంతకు రూ 1000, చేపల చెరువుకు రూ1000 ధరావత్తు చెల్లించాలని గతంలో పంచాయతీకి బాకీ ఉన్న వారు వేలంపాటలకు అనర్హులన్నారు.

# ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**రాయచోటి, మార్చి 24 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్ డి సి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**చిట్వేలి, మార్చి 24,ప్రభాతవార్త:**

ప్రజల సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఎంపీపీ చంద్ర అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తాను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు.ఈ క్రమంలో సిమెంట్ రోడ్లు, మౌలిక వసతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అన్ని గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, ఏపీఎండిసి నిధులతో ఆర్వో ప్లాంటు లేని గ్రామాలలో సత్వరమే ఏర్పాటు చేస్తున్నామన్నారు. మామిడి రైతులకు అధికారులు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు.వివిధ శాఖల అధికారులు తమ పరిధిలోని అంశాలను వివరించారు. గాలికుంటు, పి పి ఆర్ వ్యాధులకు ముందస్తు టీకాలు చేపట్టామని పశు వైద్య అధికారిని భువనేశ్వరి అన్నారు.అనవసరపు ఖర్చులు తగ్గించుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా కొనసాగించాలని అధికారి సందీప్ తెలిపారు. మినీ గోకులాలు,నీటి కుంటలు, కూలీల పెంపు, సిమెంట్ రోడ్ల నిర్మాణం లక్ష్యంగా ఉపాధి పనులను చేపడుతున్నట్లు ఏపీవో చంద్రకళ అన్నారు. విద్యుత్ అదనపులోడును సబ్సిడీతో పొందవచ్చుని, పుల్లంపేట చిట్వేలి పెనగలూరు మండలాలు కలుపుతూ చిట్వేలి లో సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు కావడం లో ఎమ్మెల్యే, కూడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి కృషి గొప్పదని విద్యుత్ అధికారి అన్నారు. తల్లి బిడ్డల సంక్షేమమే లక్ష్యంగా ఐసిడిఎస్ పనిచేస్తుందని సూపర్వైజర్ వసుంధరమ్మ అన్నారు.గృహ నిర్మాణాలకు పొజిషన్ సర్టిఫికెట్లు జాప్యంపై ప్రజా ప్రతినిధులు ప్రశ్నించారు. తమ పంచాయతీలో సిమెంటు రోడ్ల ఏర్పాటు లో అధికారి తమకు ప్రాధాన్యత ఇవ్వలేదని నేతి వారి పల్లి పల్లి సర్పంచ్ గుండయ్య ప్రశ్నించారు. ఈ ఏడాది మామిడి పూత పూర్తిగా దెబ్బతిన్నదని,రైతులను ఆదుకోవాలని ఎంపిటిసి నాగార్జున ఎమ్మెల్యేకు నివేదించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో అధికారులు చొరవ చూపడం లేదని ప్రజా ప్రతినిధులు ధ్వజమైతారు. ఆర్ అండ్ బి, ఆర్టీసీ, ఫారెస్ట్ సంబంధిత శాఖలు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మోహన్ కృష్ణ, ఎంపీడీవో మోహన్, ఎస్సై రఘురాం, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, అధికారులు.

# క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**మదనపల్లెక్రైమ్, మార్చి 25 ప్రభాతవార్త.**

క్షయరహిత సమాజాన్ని నిర్మిద్దామని మదనపల్లె జిల్లా ప్రభుత్వాస్పత్రి ఇన్చార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్చనబాబు తెలిపారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మదనపల్లె టీబి యూనిట్ ఆధ్వర్యంలో టీబి యూనిట్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, ఏ. ఆర్. టి, ఐ.సీ. టి. సి, జనచేతన, ఆర్. ఆర్. ఎస్ స్వచ్చంద సంస్థ ల సిబ్బంది తో పట్టణంలో క్షయ నివారణ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్చన బాబు క్షయ వ్యాధి అవగాహనా కల్పిస్తూ, సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రపంచంలోని చాలా ప్రాంతాల్లో క్షయవ్యాధి అంటువ్యాధిగా మిగిలిపోయిందన్నారు. దీనివల్ల ప్రతి ఏటా దాదాపు ఒకటిన్నర మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. టిబి ఊపిరితిత్తులను ప్రభావితం చేయడమే కాకుండా మూత్రపిండాలు, వెన్నెముక, మెదడు, గర్భాశం వంటి కీలక అవయవాలను సైతం ప్రభావితం చేస్తుందన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన మహమ్మారిపై 2030 నాటికి క్షయపై విజయం సాధించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకెళ్తుందన్నారు. ఈ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు వివరించారు. హెచ్ఐవీ పేషెంట్లు, డయాబెటిస్ మెల్లిటస్, పోషకాహార లోపం ఉన్నవారిలో, కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారిలో, కిడ్నీ మార్పిడి తర్వాత, కరోనా వైరస్, ఆటో ఇమ్యూన్ వ్యాధులున్న రోగులు, క్యాన్సర్ కీమోథెరపీలో ఉన్న రోగులకు టీబీ ఎక్కువగా సోకుతోందని వైద్య నిపుణులు చెబుతున్నారన్నారు. క్షయవ్యాధి పూర్తిగా నయం కావాలంటే క్రమం తప్పకుండా మందులు వాడాలని, డాక్టర్ పర్యవేక్షణలో ఉండాలన్నారు. కొన్ని రోజులు మందులు వాడిన తరువాత లక్షణాలు తగ్గిపోయాయని మందులు వాడడం ఆపేస్తే తిరిగి వ్యాధి తీవ్రరూపం దాల్చుతుందన్నారు. 6నెలలు సక్రమంగా మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయమోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మదనపల్లె టీబి విభాగం సిబ్బంది దయాలన్, ప్రభాకర్, శాంతి, వనజకుమారి ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ సూపరింటెండెంట్ మంజు, నాగశ్రీ, వరలక్ష్మి, కృష్ణకుమారి, ఆసుపత్రి సిబ్బంది, ఏ.ఆర్.టి, ఐ.సి.టి.సి, జనచేతన, ఆర్.ఆర్ఎస్ స్వచ్చంద సంస్థ ఫిల్డ్ వర్కర్లు పాల్గొన్నారు.




## రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

**దువ్వూరు, మార్చి 24, ప్రభాతవార్త:**



మండలంలోని 23 గ్రామపంచాయతీల నుండి ఎక్కువగా రెవెన్యూ సమస్యలు వస్తున్నాయని వాటిని గ్రామ రెవెన్యూ అధికారులు పరిశీలించి పరిష్కరించాలని తహసీల్దార్ అక్బర్ బాషా ఆదేశించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి ఎక్కువగా ఆన్‌లైన్ సర్వేలను గురించి వస్తున్నాయి అని వాటిని గ్రామ సర్వేయర్లతో కలిసి పరిష్కరించాలన్నారు. అలాగే ఈకేవైసీ కానీ వారి సభ్యులను గుర్తించి వారిచే ఈకేవైసీ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటి తహసీల్దార్ వేణుగోపాల్, వీఆర్వోలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహణ ర్యాలీ



**దువ్వూరు, మార్చి 24, ప్రభాతవార్త:**

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సంధర్భంగా ప్రజలకు అవగాహణ కల్పించేందుకు గాను సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డాక్టర్ సురేష్ బాబు, రోషిణిలు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే ఉచితంగా గళ్ల పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వైద్య పరీక్షలో పాజిటివ్ వస్తే 6నెలల పాటు టీబీ మందులు ఇస్తూ నెలకు 1000 రూపాయలు పౌష్టికాహారానికి అందజేస్తారన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉంటే దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకోవచ్చు అన్నారు. ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది చంద్రమౌళి, రాజగోపాల్, విజయకుమార్, సువర్ణ పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి

**కలికిరి, మార్చి 24, ప్రభాతవార్త:**

కలికిరి మేజర్ పంచాయతీలో దుకాణదారులు, ప్రజలు పంచాయతీకి సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కలికిరి మండలం ఈవోఆర్డీ కె.మహ్మద్ రియాజుద్దీన్ ప్రజలకు సూచించారు. సోమవారం కలికిరి పంచాయతీ ఈవో అశోక్‌తో కలిసి పంచాయతీకి రావాల్సిన పన్నులపై దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా పంచాయతీలో పర్యటించి పంచాయతీలకు రావాల్సిన వాటిని వసూలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్ట రిత్యా నేరం



**కలికిరి, మార్చి 24, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేయడం చట్ట రిత్యా నేరమని మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అన్నారు. సోమవారం మర్రికుంటపల్లె పంచాయతీలో కిశోరి వికాస కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాలికలను చదివిద్దాం-బాలికలను రక్షిద్దాం అనే అంశాలపై బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం సచివాలయ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని బాలికల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ మహేష్, మహిళా పోలీస్ ద్రాక్షాయణి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీదేవి, హార్టికల్చర్ రోషన్ ఆరా, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు మార్గంలో నడవరాదు

**సిద్దవటం, మార్చి 24, ప్రభాతవార్త:**

యువత బెట్టింగ్ యాప్, లోన్ యాప్ వల్ల అప్పులు తీసుకొని బెట్టింగ్‌లు పెడుతూ యువత చెడు మార్గాన్ని ఎంచుకోవడం శ్రేయష్కరం కాదని జనసేన పార్టీ నాయకులు రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ అన్నారు. మండలంలోని మాధవరం-1 గ్రామంలో ఆదివారం రాత్రి 10 గంటలకు పలువురు కూటమి నేతలతో జనసేన కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల యువత బెట్టింగ్ యాప్‌లతో అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి తమ జీవితాలను నాశనం చేసుకోవడం శ్రేయస్కరం కాదని హితవు పలికారు. బెట్టింగ్‌యాప్‌లపైన ప్రముఖ సినీ నటులు అడ్వర్‌టైజ్‌మెంట్‌లు ఇవ్వడం తగదన్నారు. యువత పక్కదారి పట్టే విధంగా ప్రోత్సహించే వారిపైన చర్యలు తీసుకోవాలని గత వైసీపీ ప్రభుత్వంలో యువత ఎంతో మంది చెడు వ్యసనాలకు పాల్పడ్డారని యువతను మోసం చేయడం గత పాలనలో జరిగిందని ఇప్పటికైనా యువత అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెదేపా నాయకులు పుత్తా రామచంద్రయ్య, చలపాటి చంద్ర, శ్రీకాంత్, మహబూబ్ బాషా, రవి, కూటమి నేతలు యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విలువలతో కూడిన విద్యను అందించాలి

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



డెయిరీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త :**

కళాశాల స్థాయిలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యాపక సంఘ డెయిరీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి, బిటి కళాశాల అధ్యాపకులు శ్రీదేవి, శైలజ, చెన్నారెడ్డి, దేరంగుల శ్రీనివాసులు, జీసిటిఏ జిల్లా నాయకులు మోహన్‌వల్లి, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు గురుమూర్తి, కుసుమప్రియ, హాజియాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**సచివాలయాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే :**

పట్టణంలోని 28వ వార్డు, కురవంక సచివాలయాలను సోమవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరుపట్టికను పరిశీలించి విధులకు దుమ్మా కొట్టిన వారిని విచారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యోగులు విధి నిర్వహణలో నిక్కచ్చిగా పనిచేయాలన్నారు.

## ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోండి

### సబ్‌కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి




నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త :**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పోరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సర్వేపల్లి నరసింహ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ మేఘ స్వరూప్‌కు వినతిపత్రం ఇచ్చారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం ప్రారంభం కాకమునుపే ప్రైవేటుస్కూల్స్‌లో పనిచేస్తున్నటువంటి టీచర్స్‌ను ముందస్తు అడ్మిషన్ల పేరుతో ఇంటింటికి తిప్పుతూ అడ్మిషన్లు చేస్తున్నారన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడి చేస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు జూనియర్ కళాశాలలో విచ్చలవిడిగా ముందస్తు అడ్మిషన్లు చేస్తూ ఫీజుల పేరుతో దోపిడి చేస్తున్నారన్నారు. ఇంటర్‌మీడియట్ బోర్డు అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జయబాబు, సమీర్, ప్రేమ్, సుదర్శన్, హేమంత్, ప్రదీఫ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై యువత మేలు కోవాలి



**బద్వేలు, మార్చి 24 (ప్రభాతవార్త):**

యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా జరిగే నష్టంపై విద్యార్థులకు కళాశాలలో వివరించడం జరుగుతుందని సీఐ రాజగోపాల్ అన్నారు. కడప జిల్లా పోలీసు కళాజాగృతి బృందం ఆధ్వర్యంలో ఎస్‌బీవీఆర్ కళాశాలలో మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో యువత మేలుకో అనే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు లోనై అటు విద్యతో పాటు ఇటు తల్లిదండ్రులకు దూరమవుతున్నారని దీని వలన కలిగే నష్టం భవిష్యత్తులో వారి జీవితాన్ని నాశనం చేస్తుందని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు వివరించడం జరిగింది. యువకులు ఎక్కువగా విద్యపట్ల శ్రద్ధ చూపుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండవచ్చని ఎవరైనా ప్రోత్సహించినా, ఇబ్బందిపెట్టినా సమాచారం అందించాలని సీఐ తెలిపారు. కళా జాగృతి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై జరిగే నష్టాన్ని విద్యార్తులకు కళ్లకు కట్టినట్లు నృత్యం రూపంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవికుమార్, సత్యనారాయణ, ఎస్‌బీవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి ఉన్నారు.

## వీఆర్వోలు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**కలికిరి, మార్చి 24, ప్రభాతవార్త:**

ప్రజలు సమస్యలపై వచ్చే అర్జీల పట్ల వీఆర్వోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలికిరి మండల తహసీల్దార్ మహేశ్వరీభాయ్ వీఆర్వోలను ఆదేశించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు గ్రీవెన్స్‌డే కార్యక్రమం ఎనిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి కొన్నింటిని వీఆర్వోల సమక్షంలో అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్టీఆర్ గృహాల సర్వేపై వీఆర్వోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వోలు దశరథ, ఆదిలక్ష్మి, శ్రీనివాసులు, సురేష్‌కుమార్‌రెడ్డి, గౌరి, శిల్పకుమారి, రెడ్డిరాణి, నరేంద్రకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో చట్టం మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం

**కడప లీగల్, మార్చి 24, ప్రభాతవార్త:**

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్‌ల సూచనల మేరకు కడప పట్టణంలో గల ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కాలేజీ ఫర్ గర్ల్స్ హాస్టల్ సి.కె.దిన్నె మరియు కడప నగరం మరియూపురంలో గల ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కాలేజీ ఫర్ గర్ల్స్ నెంబర్ 2 నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోక్సో చట్టం 2012 ఇది పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించబడిందన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలతో లైంగిక చర్యలన్నీ లైంగిక నేరంగా పరిగణించబడుతుందని చట్టం భావిస్తోంది. ఈ కార్యక్రమంలో ట్రైనీ న్యాయమూర్తులు అయిన పులివెందుల జూనియర్ సివిల్ జడ్జీ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రొద్దుటూరు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ సురేంద్రనాథ్‌రెడ్డి, రైల్వేకోడూరు జూనియర్ సివిల్ జడ్జీ తేజసాయి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## దేవర కార్యక్రమానికి హాజరైన లక్ష్మీప్రసాద్‌రెడ్డి



**చిన్నమండెం, మార్చి 24 ప్రభాతవార్త :**

చిన్నమండెం మండలం, చిన్నర్సుపల్లి గ్రామంలో జరిగిన దేవర కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్సం రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామానికి చెందిన ధాబా అంజి, లడ్డూ యాదవ్ గృహాలలో విందు భోజనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారిని దాబా అంజి, లడ్డు యాదవ్ లు పూల బొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 12వ ఇంటర్ కాలేజియేట్ గేమ్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచిన గౌతమి విద్యార్థినులు



**ప్రొద్దుటూరు మార్చి 24 ప్రభాతవార్త**

జేఎన్టీయూఏ అనంతపురం ఆధ్వర్యంలో జేఎన్టియుఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కలికిరిలో జరిగిన 12వ ఇంటర్ కాలేజియేట్ గేమ్ మీట్ 2025 లో గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు వాలీబాల్, త్రోబాల్, టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాట్మింటన్ క్రీడల నందు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ముఖ్యంగా టేబుల్ టెన్నిస్ నందు కావ్య, జాహ్నవి డబుల్స్ విభాగం నందు సెమి ఫైనల్స్ కు చేరుకున్నట్లు తెలిపారు. షటిల్ బ్యాడ్మింటన్ విభాగం నందు మోక్షిత, జాహ్నవి లు రన్నర్స్ గా విజయం సాధించారన్నారు. విద్యార్థినులు సాధించిన విజయాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్లు నాగూరు, రవీంద్రా రెడ్డి, కో డైరెక్టర్ శైలూష, డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు కోటేశ్వర రావు, జాబీర్ అలీ, విజయమ్మ, ఫిజికల్ డైరెక్టర్ ఓబయ్య, అధ్యాపక మరియు ఆధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఎస్సారైటీలో ఘనంగా డిప్లమో విద్యార్థుల ఫెరెవెల్ డే




**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త :**

మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం డిప్లొమా జూనియర్ విద్యార్థులు సినియర్స్‌కు విడుకోలు పలుకుతూ ఫెరెవెల్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డిప్లొమా కోర్స్ పూర్తి చేసుకోవడం, క్రమశిక్షణ తో పటు చాల నాలెడ్జిని సంపాదించుకొని, మొదటి సంవత్సరము జాయిన్ అయ్యినప్పటి నుండి ఈ మూడు సంవత్సరములలో కళాశాల నందు నిర్వహించిన అనేక కార్యకరముల ద్వారా మీరు గడిపిన రోజులు మరువలేనివి అని త్వరలో జరగబోయే ఈసెట్ పరీక్షలకు సంసిద్ధమై బి.టెక్ ఇంజనీరింగ్ కోర్సులలో చేరి తద్వారా మంచి ఉద్యోగాలను పొంది మీ భవిష్యత్తుని ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని, జూనియర్ విద్యార్థులు సీనియర్లకు వీడుకోలు సమావేశము నిర్వహించడము అభినందనీయము అని అన్నారు. కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ మీరందరు డిప్లొమా కోర్స్ పూర్తి చేసుకోవడానికి కారకులైన అధ్యాపకులకు అలాగే మీ స్నేహితులను ఎన్నడూ మరువకుండా ఉన్నత చదువులు చదివి తల్లితండ్రులకు కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, సాయి రాజేశ్వరి నర్సింగ్ ప్రిన్సిపాల్ డా.రామానుజమ్మ, సాయి రాజేశ్వరి బిఎడ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. బాలిరెడ్డి, హెచ్ఒడి లు మాట్లాడుతూ మిలో ప్రతి ఒక్కరు ఉన్నతంగా స్థిరపడాలని కోరారు. అనంతరము జూనియర్లు సీనియర్లు తో కలిసి పాటలు, నృత్యాలతో వీడుకోలు పలికారు.

## ఘనంగా ఆరాధన గురుపూజ మహోత్సవం



**బ్రహ్మంగారిమఠం మార్చి 24 ప్రభాతవార్త :**

త్రికాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి ధర్మపత్ని మాత గోవింద మాంబ ఆరాధన గురు పూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. పూర్వ మఠాధిపతి కుమారులు వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య స్వామి, వీరంభట్లయ్య,గోవిందస్వామి పూజలు హోమం నిర్వహించారు. మాత గోవింద మాంబకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు రామస్వామి ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలు చీరా సారే పసుపు కుంకుమ గాజులు పూర్వపు మఠాధిపతి కుమారులకు, మఠం అర్చకులు ఇడమకంటి జనార్ధన శివాచార్యనకు అందజేశారు. గోవిందమాంబ ఆరాధన మహోత్సవాన్ని రాష్ట్రంలోని మరియు రాష్ట్రేతర పలు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయాలలో మాతా గోవింద మాంబ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. వచ్చిన భక్తులకు గురించి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో అన్నదానం ప్రత్యేక పూజలు పలు సాంస్కృతి కార్యక్రమాలు కోలాటం నిర్వహించారు. మహిళలు శ్రీ గోవిందమాంబ 32 రోజులు మాలాధారులతో పూర్తి చేసుకుని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో ఇరుముడి అప్పజెప్పారు.

## చల్లంగ దీవించు పాటేరమ్మ తల్లి..

**పెండ్లిమర్రి, మార్చి 24, ప్రభాతవార్త:**



మండలంలోని చెన్నంరాజుపల్లె లో పాటేరమ్మ తల్లికి చల్లగ దీవించు తల్లి అంటూ చెన్నమరాజుపల్లి గ్రామ ప్రజలు పాటేరమ్మ తల్లికి జాతర ఆదివారం అంగరంగ వైభవంగా పాటేరమ్మ తల్లి జాతర కంభన్నగారిపల్లె శివ గంగిరెడ్డి ఆధ్వర్యంలో కమిటటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలనే ఉద్దేశంతోనే ఏడాదికి ఒక సారి గంగ జాతర జరుపుకుంటామని ఆదివారం పాటేరమ్మకు చల్లబోయినం జరిగింది. జాతరలో సాయంత్రం చెక్కభజన, పండరి భజనలు, కోలాటాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గంగ జాతర కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.